నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
వరంగల్
1
ఆదివారం | సెప్టెంబర్ 10, 2023 | www.navatelangana.com

లీడ్ గ్రంథాలయాలు మహోద్యమం



నవతెలంగాణ-నర్సంపేట

లీడ్ గ్రంథాలాయాలు మహోద్యమంగా రూపు దాల్చుతుందని సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం లీడ్ గ్రంథాలయ నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా లీడ్ గ్రంథాలయ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ విద్యార్థుల వికాసమే లక్ష్యంగా లీడ్ గ్రంథాలయాలు ఏర్పాటు నిర్విరామంగా కొనసాగడం అభినందనీయమన్నారు. విద్య ఉద్యమం ఎంతో గొప్పదని మరిందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవిని ఆశ్రమ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ వీఎం.జయుడు, డాక్టర్ పీ.జగదీశ్వర్, ప్రొఫెసర్ రమణాచారి, ప్రముఖ కవిత్రి మాదారపు వాణిశ్రీ, విజ్‌డమ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎస్‌డీ.జహంగీర్, ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్, మైక్రో ఆర్టిస్టు జయకుమార్, ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పింగిలి నాగరాజు, కాసుల శోభారాణి, ఉపాధ్యాయులు పెండెం భాస్కర్, బొచ్చు రఘుపతిలు పాల్గొన్నారు.

హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం



నవతెలంగాణ-కాశిబుగ్గ

భారతదేశంలో బ్రాహ్మణీయ హిందూ పాసిజానికి వ్యతిరేకంగా అణగారిన వర్గాలు కలిసికట్టుగా పోరాడాలని న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఖిలా వరంగల్ మధ్య కోటలో బండి కోటేశ్వరరావు అధ్యక్షతన కామ్రేడ్ మావో 47వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా న్యూ డెమోక్రసీ నాయకులు ఆరెల్లి కష్ణ, గంగుల దయాకర్, రాచర్ల బాలరాజులు మాట్లాడు తూ దేశంలో మోడీ ప్రభుత్వం తిరోగమన వ్యవస్థ అయిన వర్ణధర్మాన్ని బ్రాహ్మణీయ హిందూ వ్యవస్థను కాపాడుకునేందుకు పార్లమెంటును ఉపయోగించుకొని రాజ్యాంగ సంస్థల ప్రాథమిక హక్కులపై దాడులు చేస్తుందని మండిపడ్డారు.

కొన'సాగు'తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షలు



15 ఏళ్లుగా వెతలు.. క్రమబద్ధీకరించాలని డిమాండ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సమగ్ర శిక్షాఅభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు గత 15 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 వేల మంది ఉద్యోగులున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,342 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుండరని, అందర్నీ క్రమబద్ధీకరిస్తామని నాటి తెలంగాణ ఉద్యమ రథ సారథి, నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సందర్భాల్లో ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 10 ఏండ్లు పూర్తయ్యింది. ఇప్పటికీ పలు ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కొనసాగుతూనే వున్నారు. పలు ప్రభుత్వ శాఖల్లో పలువురు ఉద్యోగులను క్రమబద్ధీకరించినా ఎస్ఎస్ఏ ఉద్యోగులను నేటికీ క్రమబద్ధీకరించలేదు. కేంద్రప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులిచ్చి ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. 'సెర్ప్' పథకం కింద పనిచేసే ఉద్యోగులను క్రమబద్ధీకరించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగులను మాత్రం నిర్లక్ష్యం చేసింది. దీంతో సెప్టెంబర్ 4వ తేదీ నుండి క్రమబద్ధీకరించి ఉద్యోగభద్రత కల్పించాలని, కనీస వేతన స్కేల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వారంతా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. శనివారం నాటికి 12 రోజుల దీక్షలు ముగిశాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు ఈ దీక్షలు ఆపబోమని సంఘం నేతలు స్పష్టం చేశారు.

విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) పథకం కింద రాష్ట్రంలో 22 వేల మంది ఉద్యోగులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరంతాసుమారు 15 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులను విడుదల చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను విడుదల చేస్తుంది. ఈ పథకం కింద వీరంతా రోస్టర్,మెరిట్, రూల్‌ఆఫ్‌రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి వున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం వీరికి ఉద్యోగ భద్రత కల్పించడం లేదు. జిల్లాస్థాయిలో ఎపిఓలు, సిస్టమ్ ఎనలిస్ట్‌లు, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్లు, డీఎల్ఎంటీలు, మెస్సెంజర్లు, మండలస్థాయిలో డాటాఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఐఇఆర్‌పిలు, మెస్సెంజర్లు, స్కూల్ కాంప్లెక్స్‌స్థాయిలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్ (సిఆర్‌పి)లు పనిచేస్తున్నారు.

పాఠశాల స్థాయిలో పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు (ఆర్ట్, పిఇటి, వర్క్ ఎడ్యుకేషన్), కెజిబివి, యుఆర్‌ఎస్‌లలో స్పెషల్ ఆఫీసర్లు, పిజి సిఆర్‌టిలు, సిఆర్‌టిలు, పిఇటిలు, ఎఎన్‌ఎంలు, అక్కౌంటెంట్లు, క్రాఫ్ట్ అండ్ కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, స్వీపర్లు, స్కావెంజర్లు, కుక్‌లు, వాచ్‌ఉమెన్‌లు పనిచేస్తున్నారు. వీరంతా గరిష్టంగా రూ.19,500 నుండి కనిష్టంగా రూ.8,000 వేతనంతో పనిచేస్తున్నారు. ప్రతి నెలా వీరికి రాష్ట్ర ప్రభుత్వం 10వ తేదీ నుండి 15వ తేదీ మధ్యలో వేతనాలను జమ చేస్తుంది. చాలా ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వీరంతా సెప్టెంబర్ 4వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలకు పిలుపునిచ్చి ఆందోళనను కొనసాగిస్తున్నారు.

కేంద్రం, రాష్ట్రం బాధ్యతారాహిత్యం ...


ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పరస్పరం నిందించుకోవడం పట్ల ఎస్ఎస్ఏ ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర శాసనసభలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలపై చర్చకు వచ్చిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం అది కేంద్ర ప్రభుత్వ పథకమని, కేంద్రమే వారిని క్రమబద్ధీకరించాలని వివరణ ఇవ్వడం పట్ల ఉద్యోగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

'సెర్ప్' ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్టే మమ్మల్ని.. : ఎం.శ్రీనివాస్, ఎస్ఎస్ఏ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు



'సెర్ప్'పథకానికి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. ఈ పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులను మాత్రం రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇదే పద్ధతిలో మమ్మల్ని ఎందుకు క్రమబద్ధీకరించడం లేదు ? 'సెర్ప్' ఉద్యోగులకు ఒక నీతి .. మాకో నీతా ? ఇప్పటికైనా మమ్మల్ని క్రమబద్ధీకరించాలి. లేదంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం.

ఉద్యోగభద్రత కల్పించాలి : కె. శ్రీనివాస్, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



'నీళ్లు, నిధులు, నియామకాలు' నినాదంతో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మా వంతు పాత్ర పోషించాం. తెలంగాణ ఏర్పడ్డాక మమ్మల్ని క్రమబద్ధీకరిస్తారని, ఉద్యోగ భద్రత లభిస్తుందని ఆశించాం. అందుకు భిన్నంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. కేంద్రం నిధులతో అమలయ్యే 'సెర్ప్' పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులను ఏ విధంగా క్రమబద్ధీకరించారో, అదేవిధంగా మమ్మల్ని కూడా క్రమబద్ధీకరించాలి.

కాళోజీ 'నాకలలు-నాప్రపంచం' అద్భుతం

కాళోజీ అవార్డు గ్రహీత కవి, గాయకుడు జి.జయరాజ్





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాళోజీని 'నా కలలు- నా ప్రపంచం' నాటిక అద్భుతంగా చూపిందని కాళోజీ అవార్డు గ్రహీత కవి, గాయకుడు జి. జయరాజ్ అన్నారు. శనివారం కాళోజీ 109వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా హన్మకొండ హరిత కాకతీయ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో కాళోజీ పురస్కారాన్ని ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, అవార్డు గ్రహీతకవి, గాయకుడు జి.జయరాజ్‌కు అందచేశారు. ఈ సందర్భంగా కాళోజి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన 'నా కలలు-నా ప్రపంచం' నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక సభికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జయరాజ్ మాట్లాడుతూ కాళోజీ తెగువను, ధిక్కారస్వరాన్ని ఈ నాటికలో అద్భుతంగా చూపారని దర్శకుడు డాక్టర్ జి.కుమారస్వామిని అభినందించారు. కాళోజీ నారాయణరావు పాత్రలో ప్రముఖ నటుడు శివరామ్‌రెడ్డి నటించి నిజమైన కాళోజీయే వచ్చి మాట్లాడినట్లు పాత్రలో లీనమై అద్భుతమైన నటనను ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, 'కుడా' చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, వరంగల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, కాళోజీ ఫౌండేషన్ సభ్యులు కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, పొట్లపల్లి శ్రీనివాసరావు, విఆర్ విద్యార్థి, కవులు, కళాకారులు హాజరయ్యారు. ఈ నాటకంలో నటీనటులు అన్నపూర్ణ, రేవతి, అనూష, వేణు, రమేశ్, హర్షవర్ధన్, సంగీత్, విక్రమ్ తదితరులు నటించారు. ఈ కార్యక్రమానికి ముందు కాళోజీ జయంతి సందర్భంగా కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. 20 మంది ప్రముఖ తెలుగు, ఉర్దూ కవులు ఇందులో పాల్గొన్నారు. కవి సమ్మేళనానికి కాళోజీ ఫౌండేషన్ సభ్యులు విఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాసరావు, బిల్లా మహేందర్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తితోనే ఉద్యమం : పెద్ది

గుండ్లపహాడ్‌లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శనివారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కోసం అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం నిర్వహించామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే అణగారిన వర్గాలకు అండగా ఉండాం సామాజిక న్యాయాన్ని సాధిద్దామని అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంతోనే కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని, అంబేద్కర్ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత స్థాయిలో ఎప్పుడు గౌరవిస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయానికి అంబేద్కర్ సచివాలయం అని నామకరణం చేయడం జరిగింది. దేశంలోనే అత్యున్నతమైన 125 అడుగుల ఎత్తైనవిగ్రహాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతికుటుంబానికి అందిస్తున్నామని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గుండ్లపహాడ్ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఎప్పుడూ లేనివిధంగా గ్రామం అభివద్ధి చెందడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, ఎంపీటీసీ లక్ష్మీ సౌమ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శి సుధాకర్, క్లస్టర్ బాధ్యులు మోహన్ రెడ్డి, శివాజీ, గండె శ్రీనివాస్ గుప్తా, మండల నాయకులు, విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారాతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మహిళలు అన్నిరంగాల్లో సాధికారత సాధించడంతోపాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బీఆర్ఎస్ ప్రభు త్వం అన్ని విధాల కృషి చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారంషరీఫ్, కల్లెడ గ్రామాల మహిళా సంఘాల వార్షిక మహాసభకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అ తిథిగా పా ల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్పనాయకుడు మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. మ హిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేనిరుణాలు, పావలా వడ్డీ రుణాలను సద్వి నియోగం చేసు కొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. బీఆర్ఎస్ పరిపా లనలోనే రాష్ట్రం లోని మహిళలు ఆ త్మగౌరవంతో జీవిస్తు న్నా రని తెలిపారు. చాలాకాలంగా ఎ దురుచూస్తున్న వివోఏల గౌరవ వేతనాలను పెంచి మహి ళల పట్ల తన అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నారని అన్నా రు. సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని, మహిళలు ఆ త్మగౌరవంతో బతికే విధంగా చర్యలు తీసుకుం టున్న సీఎం కేసీఆర్ ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగు లాల్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,మండల కో-ఆప్షన్ సభ్యుడు షబ్బీర్,సొసైటీ చైర్మన్‌లు మనోజ్‌కుమార్, దేవేందర్,సర్పంచ్ య శోద, ఏపిఎం తోటకూరి కృష్ణమూర్తి, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా సం ఘాల నాయకులు, మహి ళలు, నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని కాళోజీ : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ ప్రజల ఉద్యమ ప్రతిధ్వని కాళోజి నారాయణరావు అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో కాళోజి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సమాజ కోసం కాళోజి త్యాగ స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. కాళోజి రాజకీయ సాంఘీక చైతన్యాల సమాహారమని కవిత్వం రాసిన ప్రజాకవి అనికొనియాడారు. మహానీయుడి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు గుంటి కిషన్, దార్ల రమాదేవి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,పుట్టపాక కుమారస్వామి, నాగిశెట్టి ప్రసాద్, శీలం రాంబాబు, గోనె యువరాజు, వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షులు కొమ్ము కర్ణాకర్, గందె చంద్రమౌళి, పుల్లూరి స్వామి గౌడ్, కొల్లూరి లక్ష్మీనారాయణ, పంచమర్తి రామారావు, నాయిని వేణు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వైతాళికుడు కాళోజీ

ప్రజ వేదనలే నా గొడవ అని నినదించిన నిప్పు కణిక

ఉమ్మడి ఓరుగుల్లు వ్యాప్తంగా కాళన్న జయంతి వేడుకలు



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

ప్రజాకవి కాళోజీ నారాయణరావు తెంగాణ వైతాళికుడిగా అందరిగుండెల్లో నిలిచారు. ఆయన జన్మదినం శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో వేడుకలను నిర్వహించారు. ఆయన జయంతిని తెలంగాణ భాషాదినోత్సవంగా వరంగల్, హన్మకొండ నగరాలతోపాటు ఆయా జిల్లా, మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కవులు, రచయితలు, కళాకారులు, గాయకుడు, సాహిత్యం, భాషాభివృద్ధికి కాళోజీ చేసిన సేవలను శ్లాఘించారు. నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్‌కాళోజీ నారాయణ రావు. 1914లో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే ఉద్యమాల పట్ల ఆకర్శితులై ఆర్యసమాజ్, పౌర హక్కులాధన వంటి పలు ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఆంధ్ర మహాసభ ప్రారంభమైనప్పటి నుంచి దాని కార్యకలాపాల్లో చురుకుగాపాల్గొన్నారు. అలాగే, సత్యాగ్రహం, గ్రంథాలయ ఉద్యమంతోపాటు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోవందేమాతరం ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఆనాటి హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిన కాళోజీ.. పలుసార్లు జైలుజీవితం గడిపారు.కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ,మరాఠీ, కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో అనేక రచనలు చేసి ఖ్యాతి గడించారు. తన కవితల ద్వారా పేదలు, తెలంగాణ ప్రజలఆవేదన, ఆగ్ర హాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఆయన రాసిన 'నా గొడవ' సంకలనంలో సమకాలీన సామాజిక సమ స్యలను ఏకరువు పెట్టారు. కాళోజీ తెలుగు, ఉర్దూ హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో అనేక రచనలు చేసి ఖ్యాతి గడించారు. తన కవితల ద్వారా పేదలు, తెలంగాణ ప్రజల ఆవేదన, ఆగ్రహాన్ని ప్రపంచానికి చాటిచెప్పా రు. ఆయన రాసిన 'నాగొడవ' సంకలనంలో సమకాలీన సామాజిక సమస్యలను ఏకరువుపెట్టారు. కాళోజీ అసలుపేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజాకాళోజీ. ముద్దుగా ఈయనను కాళోజీ, కాళన్నా అని పిలుచుకునే వారు. తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవ లను స్మరించుకుంటూ కాళోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవాలని 2014లో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం తెలంగాణ రచయిత కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణలో భాషా, సాహిత్యరంగంలో విశేష కషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ నుండి రాష్ట్రస్థాయి కాళోజీసాహిత్య పురస్కారాన్ని, రూ. 1,01,116లు నగదును ఈ ఏడాది ప్రముఖ రచయిత, ప్రజాకవి, గాయకుడు జయరాజ్ కాళోజీ అవార్డును ప్రకటించిన విషయం విదితమే.

కాళోజీ సేవలకు గుర్తింపుగా కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా.. భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించింది. తెలంగాణ ప్రభుత్వం ఆయన సేవలకు గౌరవంగా వైద్యవిశ్వవిద్యాలయానికి కాళోజీ నారాయణ రావు హెల్త్‌సైన్సెస్ యూనివర్శిటీ అనేపేరు పెట్టింది.

కాళోజీ ఒక ఉన్నతమైన శిఖరం..

కాళోజీ ఒక ఉన్నతమైన శిఖరం, ఆయన వ్యక్తిత్వానికి కొలమానం లేదు, ఎన్నడూ రాజీపడని మనిషి ప్రజల వేదనలే 'నా గొడవ' అని నినదించిన నిప్పు కణిక కాళోజీ మన కాళన్న కవితను ఖడ్గంగా మలిచి నిరంకుశత్వాన్ని, పరాయి పాలనను నిరసించిన సునిశిత విమర్శకుడు. సమాజంలోని సమస్త కోణాలను సమదష్టితో వీక్షించిన కవి విమర్శకుడు. నిష్పాక్షికంగా, నిర్మొహమాటంగా మన తరాన చరించిన మహానుభావుడు మన కాళోజీ.

నిరంకుశత్వానికి కలం బలం చూపించిన యోధుడు కాళోజీ..

దమననీతికి.. దౌర్జన్యానికి ఆయన వ్యతిరేకంగా కలాన్ని ఝళిపించాడు. రాజకీయ సాంఘిక చైతన్య దీపికగా మారి తన కవిత్వంతో ప్రజాకవిగా విరాజిల్లాడు దమననీతికి.. దౌర్జన్యానికి ఆయన వ్యతిరేకంగా కలాన్ని ఝళిపించాడు. రాజకీయ సాంఘిక చైతన్య దీపికగా మారి తన కవిత్వంతో ప్రజాకవిగా విరాజిల్లాడు. 'పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది' అని చాటిన కాళోజీ తెలంగాణ జీవిత చలనశీలి... ఓ వైవిధ్యమైన ఉద్యమకారుడు. ఆయన రచించిన "నా గొడవ" తెలుగు రాష్ట్రాల్లో ఒక ప్రభంజనాన్నే సష్టించింది. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన ఆయన.. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం అవసరమే అని చాటారు. లిభాషలను, యాసలను కించపరిచేవా రిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసేవారు కాళోజీ. ఎవరి వాడుక భాషల్లో వారు రాయాలన్నదే కాళోజీ సిద్ధాంతం..

కవిత్వాలతో తెలంగాణను నిద్రలేపిన కాళోజీ

నిజాంపాలనాకాలంలో వారి అరాచకాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తన కలం ద్వారా తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడు కాళోజి నారాయణరావు. ఆనాడు నిజాంపాలనలో బలైపోయిన ప్రజలకోసం, వారి హక్కులకోసం కలం ఎత్తి ముందుకొచ్చిన ఈయన.. ఉద్యమాలను నడిపిన ప్రజావాది. తన జీవితం మొత్తాన్ని తెలంగాణకిచ్చిన వైతాళికుడు కాళోజీ. రాజకీయ, సాంఘిక చైతన్యాల సమూహారం! తెలంగాన ప్రజల ప్రతీ ఉద్యమం ప్రతిధ్వనిగా పిలువబడే ఈయన... ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజల మనిషి. అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక. పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది.. అని నినదించిన ప్రజాకవి, రచయిత కాళోజీ.

అసలైన రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ధర్నా



నవతెలంగాణ-నల్లబెల్లి

నర్సంపేట నియోజకవర్గంలో అకాల వర్షాలతో దెబ్బతిని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం అందిస్తానని చెప్పి అసలైన రైతులకు నష్టపరిహారం అందించకుండా దళారులకు, బీఆర్ఎస్ పార్టీ లీడర్లకు, ముఖ్య నాయకులు చెప్పిన వాళ్లకే నష్టపరిహారం అందుతుందని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని నేషనల్ హైవేక్రాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా రాస్తారోకోను నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అకాల వడగళ్ల వానకు మండలంలోని రైతులకు పంట నష్టం జరగగా ఇట్టి నష్టానికి ప్రభుత్వం అధికారులతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవడం పోయి అధికార పార్టీ స్వలాభాల కోసం వారి నాయకులకు, కార్యకర్తలకు, భూమిలేని వారికి, కౌలు ఇచ్చిన వారికి, ఇతర ప్రాంతాలలో నివాసం ఉండే వారికి నష్టపరిహారాన్ని అందించారని అన్నారు. వ్యవసాయ అధికారులు పంట పొలాల్లోకి వెళ్లకుండా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో అధికార పార్టీ నాయకుల ఇండ్లలో కూర్చొని వారు చెప్పిన వారికే లబ్ధి చేకూర్చేలా లిస్టు తయారుచేసి వ్యవసాయం చేసే రైతన్నలను మోసం చేశారని విమర్శించారు. వ్యవసాయం చేసే రైతన్నలను మోసం చేసి ఇంకా బుద్ధిలేక మేము రైతులకు న్యాయం చేస్తుంటే దాన్ని చూసి కాంగ్రెస్ వాళ్లు ఓర్వలేక పోతున్నారని పత్రికా సమావేశాలు పెట్టడం సిగ్గుమాలిన పని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతు మేలుకోరే పార్టీ అని తెలిపారు. ఈ పనికిమాలిన మోసపూరిత హామీలను ఎలక్షన్లు దగ్గర పడిన సమయంలో ఓటమి భయంతో ఇంటిం టికి తిరిగి మీకు ఇది ఇస్తాము అది ఇస్తామని ప్రజలను మోసం చేయడం మానుకొని ఇప్పటికైనా పంట నష్టపోయిన రైతుల బాధను అర్థం చేసుకొని రీ సర్వే చేయించి నిజమైన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చూడాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ రైతుల వెంటే ఉండి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల కార్తీక్, ఇస్తారు శేఖర్, పెంతల కుమారారెడ్డి, కిషన్, ఏడాకుల సంపత్ రెడ్డి, పురుషోత్తం సురేష్, భూక్య బౌసింగ్, కుసుంబ రఘుపతి, క్లస్టర్ ఇన్చార్జిలు చిట్యాల ఉపేందర్ రెడ్డి, మామిండ్ల రాజు రెడ్డి, గుండ్లపాడు సర్పంచ్ కట్టయ్య, కోటి, రంజిత్, ఇతర మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాలు నిర్వహించగా పోలీస్ శాఖ వారు జోక్యం చేసుకొని నిరసనకారులకు నచ్చజెప్పి ధర్నా, రాస్తారోకోను విరమింప చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | సెప్టెంబర్ 10, 2023 | www.navatelangana.com

అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాతికి డాక్టరేట్ ప్రదానం



నవతెలంగాణ-కేయూక్యాంపస్

నగరంలోని రంగశాయిపేట గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్అండ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న బోలుగొడ్డు స్వాతికి డాక్టరేట్ లభించింది. రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ యూనివర్సిటీ నుండి శనివారం ఉత్తర్వులు అందుకున్నట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. 'సెక్యూర్అండ్ ట్రాఫిక్ అవేర్ మ్యాప్ రెడ్యూస్ ప్రోగ్రామింగ్ ఆన్‌బిగ్‌డాటా' అనే అంశంపై చేసిన పరిశోధనకు మేవార్ యూనివర్సిటీ వారు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాతికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఖిలావరంగల్ తూర్పుకోటకు చెందిన బోలుగొడ్డు లక్ష్మీనారాయణ కూతురు బోలుగొడ్డు స్వాతి గైడ్స్ డాక్టర్ మేఘన, దూబే, డాక్టర్ నిరంజన్‌ల పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లు స్వాతి తెలిపారు. డాక్టరేట్ అందుకున్న స్వాతిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ఉద్యోగులు, స్నేహితులు, బంధుమిత్రులు అభినందించారు.

కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు ప్రొసీడింగ్స్ కాపీల జారీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శనివారం తననివాసంలో ఎల్లాపూర్ ఎస్సీ కమ్యూనిటిహాల్ నిర్మాణం కొరకు రూ.10 లక్షలు, మహిళ కమ్యూనిటీహాల్ కొరకు రూ.5లక్షలు ప్రొసీడింగ్ కాపీలని అందచేశారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ కార్పొరేటర్ దివ్యరాణి-రాజునాయక్, హసన్‌పర్తి పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, 65వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సింగిరెడ్డి రమాదేవి, దుస్స నిర్మల, రేనుకుంట్ల శోభ, దాది జయ, బొర్ర సురేష్, చిట్యాల కమలాకర్, ఎర్ర తిరుపతి, రేనుకుంట్ల రాజయ్య, ఎర్ర ప్రకాష్, రేనుకుంట్ల దుర్గాప్రసాద్, ఎర్ర నాగరాజు, ఎర్ర కుమాస్వామి, ఎర్ర సుదర్శన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ మాండలికానికి నిలువెత్తు నిదర్శనం ప్రజాకవి కాళోజీ









ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ మాండలికానికి నిలువెత్తు నిదర్శనం ప్రజాకవి కాలోజీ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మె ల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌అన్నారు. శనివారం కాళోజి జయంతి పురస్కరించుకుని హనుమ కొండలోని కాళోజీమార్గ్ వద్ద గల కాళోజి విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఆయన అక్షరాలు ఒక పదునైన ఆయుధంగా పనిచేసాయ న్నారు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంత దేశానిది ఇలాంటి మహా వ్యాఖ్యలు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనను కాంక్షించి అందుకోసం నిరంతరం పని చేసిన ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాష దినోత్సవంగా జరిపి ఆయన సేవలను స్మరించుకుంటుంది అన్నారు. కాళోజీ నారాయణావుకి రాష్ట్రం ఏర్పాటయ్యాక గొప్ప ఖ్యాతి లభించిందని ఆయన ఆశయ సాధనకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.

హనుమకొండ బాలసముద్రంలో అతిత్వరలోనే కాళోజీ కళాక్షేత్రాన్ని సీఎం కేసీఆర్, లేదా మంత్రి కేటీఆర్ చేతుల మీద ఘనంగా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా షేక్, సీపీ ఏవీ.రంగనాథ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్,కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కాళోజీ కుటుంబ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధిక్కార స్వరం నేటి యువతకు స్ఫూర్తి కావాలి

హనుమకొండ చౌరస్తా : పలు బాషా కోవిధిడు, పద్మ భూషణ్ కాళోజినారాయణరావు ధిక్కారస్వరం నేటి యువతకు స్ఫూర్తి కావాలని న్యూలయోల విద్యాసంస్థల అధిపతి తాటిశెట్టి క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రం న్యూ లయోలా హై స్కూల్ లో నిర్వహించిన కాలోజి నారాయణరావు 109వ జయంతి, తెలంగాణ భాష దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలోజి నారాయణ రావు విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్రపోరాటంలో పాల్గొని ఎన్నోసార్లు జైలుకువెళ్లారని చెప్పారు. తెలుగు ఉర్దూ, మరా ఠీ, హిందీ భాషల్లో ప్రావీణ్యం కలిగినవారని భాషల్లో ఎన్నో కవిత్వాలు రాసి ప్రజలనూ చైతన్యం చేశారని ఆయన సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మభూషణ్‌తో సత్కరించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన పుట్టినరోజు తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుతుందని, తెలంగాణ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆయన పేరుపెట్టడం గొప్ప విషయమన్నారు. హనుమకొండ కేంద్రంగా కాళోజి కళ క్షేత్రం , కాళోజి హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి వారిని గౌరవించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య, నాగలక్ష్మి, అమీన్, గౌసియా, స్వప్న, ప్రసన్న , స్వప్న రాణి, నవ్య, శిరీష, బుచ్చిబాబు, చంద్రశేఖర్, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

నిజాం గుండెల్లో దడ పుట్టించిన వ్యక్తి కాళోజ

శాయంపేట : తెలంగాణ భాషను, యాసను తన అక్షరంలో పొందుపరిచి, తన అక్షరాలను ఆయుధంగా మలి చి నిజాం గుండెల్లో దడ పుట్టించిన వ్యక్తి కాళోజీ నారాయణరావు అని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిని దేవి అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం కాళోజీనారాయణరావు జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాలోజీ జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. కాళోజి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళోజీ సేవలు మరువలేనివి

హసన్‌పర్తి : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ అన్నారు. కాళోజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని మాతృశ్రీ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డి.రజనీరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్‌మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు వ్రాసిన 'నా గొడవ' అనే కవితా సంపుటి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడటానికి ఉపకరించినదని తెలిపారు. ప్రభుత్వము కాళోజీ జయంతిని 'తెలంగాణ భాషా దినోత్సవం'గా జరుపడంపట్ల పూర్తి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సంకెపల్లి శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు వెంకటేష్, దేవేందర్ రెడ్డి, స్వామి, సుధీర్, ఓదెలు, జమాలుద్దీన్, సత్యరాజ్, కవిత, శివ,బిందు, లత, రవళి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ స్ఫూర్తితోనే తెలంగాణ సాధన

కాజీపేట : ప్రజాకవి కాళోజి నారాయణరావు స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగల సరోజన కరుణాకర్ అన్నారు పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని మడికొండ చౌరస్తానందు స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సమస్యలు, అన్యాయాలను తట్టుకోలేక ప్రజల కోసం తన గొడవను కవిత్వం ద్వారా సున్నితంగా ఆవిష్కరించిన కాళోజీ స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రగతిలో ఇమిడి ఉందన్నారు. అనంతరం ఈసంవత్సరం కాళోజీ పురస్కారాన్ని అందుకోనున్న ప్రముఖకవి జయరాజ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్‌కుమార్, రాష్ట్ర హౌస్ ఫెడ్ డైరెక్టర్ తక్కలపల్లి రాంగోపాల్ రావు, పట్టణ శాఖ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్, నాయకులు కొలిపాక కుమార్ బాబు, బరి గల కృష్ణమూర్తి, పల్లపు కుమార్ రాజ్, తూర్పాటి అబ్బా సా యిలు, రాజు, వెంకటస్వామి, దేవేందర్, రాజు, రాజేందర్, వీరస్వామి, డిష్ ప్రభాకర్, రాజకుమార్, తిరుపతి, నర్సింగ్, రమేష్, స్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

ఐనవోలు : కొండపర్తి గ్రామంలో శనివారం తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్, గ్రామవార్డు సభ్యులు బోక్కల నారాయణ, కో-ఆప్షన్ సభ్యులు పులిగారి వెంకన్న, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధికి కృషి

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండలో ప్రసిద్ధి చెందినటువంటి చారిత్రక నగరంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నటువంటి మహానగరం మన ఓరుగల్లు మహానగరం అని, ఇప్పటికే ఐటి హబ్‌గా, కల్చరల్ హాబుగా, ఎడ్యుకేషనల్ హబ్బుగా పేరుగాంచిందన్నారు. టూరిజం హబ్ గా కూడా చేస్తున్నామని ఇప్పటికే దేశ విదేశాల నుంచి అనేకమంది పర్యాటకులు ఇక్కడ ఉన్నటువంటి పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారని అన్నారు. నగర ప్రజలకు కూడా పిల్లలతో పాటు అహల్లదంగా గడపడానికి అనేక పార్కులను అభివద్ధి చేయడం జరిగిందన్నారు. మ్యూజికల్ గార్డెను కూడా కాకతీయ పట్టణాభివద్ధి సంస్థ సహకారంతో అభివద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి అని తెలిపారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని, 1994లో మ్యూజికల్ గార్డెన్ ప్రారంభమైందని, రాను రాను కొన్ని కారణాలవల్ల దీన్ని మానిటరింగ్ చేయలేకపోయాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అధునాతన పరికరాలతో శుభకార్యాలు చేసుకోవడానికి ఒక కన్వెన్షన్ సెంటర్, ఇతర దేశాల నుండి వచ్చేటువంటి ఐటీ ప్రొఫెషనల్స్ నివాసం ఉండడానికి ఒక స్టార్ హోటల్ ను కూడా ప్లాన్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కూడా చైర్మన్ సంఘం రెడ్డి సుందర్రాజు యాదవ్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ పాషా, కాలింగ్ అధికారి అజిత్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ క్యాంపస్‌గా మార్చడమే లక్ష్యం



నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ ను స్వచ్ఛ క్యాంపస్ గా మార్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి అన్నారు.స్వచ్ఛతా క్యాంపెయిన్‌లలో భాగంగా నిట్ వరంగల్ క్లీనింగ్, ప్లాంటేషన్ డ్రైవ్‌లను నిర్వహిస్తోంది. స్వచ్ఛతా క్యాంపెయిన్ 5వ ఎడిషన్‌లో భాగంగా శనివారం విద్యార్థులచే నిట్ అవరణలోని అల్ట్రా మెగా హాస్టల్ నుండి అన్ని హాస్టళ్లతో కూడిన పరిపాలనా భవనం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, చెత్త వేయడానికి డస్ట్‌బిన్‌లను ఉపయోగించాలని విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ నిట్ వరంగల్‌ను స్వచ్ఛ క్యాంపస్‌గా మార్చే బాధ్యతను హాస్టళ్లలోని ప్రతి విద్యార్థి తీసుకోవాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని ఉపయోగించకుండా ఉండటం, చెత్త వేయడానికి డస్ట్‌బిన్‌లను ఉపయోగించడం, నడిచేందుకు పాదచారుల మార్గాన్ని ఉపయోగించుకోవాలని, ప్రతీవిద్యార్థి పరిసరాల పరిశుభ్రత పాటించడం అలవాటు చేసుకోవాలన్నారు. నిట్ వరంగల్ ను స్వచ్ఛ క్యాంపస్‌గా తీర్చిదిద్దరమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంక్షేమ శాఖ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, చీఫ్‌వార్డెన్ ఐసి ప్రొఫెసర్ మురళీమోహన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

వడ్డేపల్లి పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించాలి

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లిలో శనివారం నిర్వహించినటువంటి సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ వడ్డేపల్లిలో ఆదివారం జరిగే పోచమ్మల పండుగకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోడ్డు వెడల్పు, డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, వాటిని పరిశీలించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. లైటింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. వడ్డే పల్లి తో పాటు పక్కన ఉన్నటువంటి కాలనీ వాసులు కూడా ఈ పండుగ కు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు.అధికారికంగా జరిగే పండుగ కాబట్టి పెద్ద సంఖ్యలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం రథంతో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, అందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అభినవ్ భాస్కర్,మాజీ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, ఏ సి పి భోజ రాజు, ట్రాఫిక్ సి ఐ సుజాత తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ఒక వరం



నవతెలంగాణ-ఆత్మకూర్

సొంత ఇల్లు లేని నిరుపేదలందరికీ గహలక్ష్మి పథకం ఒక వరం లాంటిదని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సావురే కమల రాజేశ్వరరావు అన్నారు. శనివారం ఆత్మకూర్ మండలం పెద్దాపూర్ గ్రామంలో గహలక్ష్మి పథకములో మంజూరైన లబ్ధిదారులు ముంద్రాతి స్పందన,అన్నం కొమరమ్మ, చాపర్తి పూజిత, గోపిరెడ్డి ఇందిరా, ఎలుకటి ఇందిరా లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి పథకములో రాష్ట్రంలోనే తొలిసారి గృహ నిర్మాణానికి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సావురే కమలరాజేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద నూతన గహాలను మంజూరు చేస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు స్వాధీనం చేసుకోవాలన్నారు. చిల్లిగవ్వ ఖర్చు లేకుండా ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు లబ్దిదారునికి అందజేస్తుందన్నారు. మూడు విడతలుగా మూడు లక్ష రూపాయలు లబ్దిదారిని అకౌంట్లో జమవుతాయని నూతనంగా నిర్మించుకునే లబ్దిదారులందరికీ ఈ పథకం ఒకవరం లాంటిదని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినిచేసుకొని గహాలు లేని నిరుపేదలందలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అడిగిన ప్రతి ఒక్కరికి గహలక్ష్మి పథ కంలో గహాన్ని మంజూరు చేసేందుకు హామీ ఇచ్చారని ఎవరు నిర్మించుకున్న అంద జేస్తా మన్నారు. ఇంజనీరింగ్ అధికారులు కూడా మీకు అన్ని విధాల సహకరిస్తారని వెనువెంటనే మీకు బిల్లు అందజేస్తారని ఎవరు అధైర్య పడవలసిన పనిలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కక్కెర్ల వనమాల సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హనుమకొండ
ఓ. ఎస్ నెంబర్ 659 ఆఫ్ 2023

1) చింతా వనిత
2) చింతా విజయ్ బాబు
3) చింతా వినయ్ బాబు
4) చింతా హదస్సా ...వాదులు

మరియు

1) ఇది ఎవరికి సంబంధించినది
2) తెలంగాణ రాష్ట్రం, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్, హనుమకొండ ...ప్రతివాదులు

1) చింతా వనిత, W/o. మృతుడు చింతా ప్రసాద్ బాబు, వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి.
2) చింతా విజయ్ బాబు, S/o. మృతుడు చింతా ప్రసాద్ బాబు, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి.
3) చింతా వినయ్ బాబు, S/o. మృతుడు చింతా ప్రసాద్ బాబు, వయస్సు: 23 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి.
4) చింతా హదస్సా, D/o. మృతుడు చింతా ప్రసాద్ బాబు, వయస్సు: 8 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి

నోటీసు

వాదులు లేట్ చింతా వనిత యొక్క చట్టబద్ద వారసులుగా తమను ప్రకటించమని కోరుతూ వరంగల్ వద్ద గౌరవనీయ ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఓ.ఎస్‌నెంబర్ 659 ఆఫ్ 2023 దాఖలు చేశారని ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏ వ్యక్తి లేదా వ్యక్తిలో అయినా ఏదైనా అభ్యంతరం ఉన్నట్లయితే హనుమకొండ వద్ద గౌరవ నీయులైన ఫస్ట్ అడిషనల్ జూనియర్ సిటి జడ్జ్ సమక్షంలో 25-09-2023న ఉదయం 10:30 గంటలకు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా హాజరు కావాల్సిందిగా ఆదేశించడం పడుతున్నారు విఫలమైనట్లయితే సదరు విషయం నిర్ణయించ బడుతుంది అందువలన ఈ ప్రకటన జారీ చేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు ద్వారా//
సం/- డైద దేవిడ్ రాజ్ కుమార్
అడ్వకేట్
ఆఫీస్ డిమార్ట్ ఎదురుగా సుబేదారి
హనుమకొండ సిటీ మరియు జిల్లా

విద్యార్థులు గొప్ప వ్యాపారవేత్తలుగా రాణించాలి

హర్యాన మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ముకుల్ పి గుప్తా



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకొని గొప్ప వ్యాపారవేత్తలుగా రాణించాలని హర్యాన మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ముకుల్ పిగుప్తా అన్నారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ సెమినార్ హాలులో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మేకింగ్ ఆఫ్‌యాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ స్టాండింగ్ అనే అంశంపై శనివారం ఒక చర్చాగోష్టి ప్రోగ్రాం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోకొరెడ్డి అధ్యక్షతన అధ్యాపకుల సాంకేతిక మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి సామర్థ్యంల కోసం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, కిట్స్ చైర్మెన్ కెప్టెన్‌వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నా బాద్ ఎమ్మెల్యే, కళాశాల అడిషనల్ సెక్రటరి వొడితల సతీష్‌కుమార్‌లు కళాశాల కోసం ఫ్యాకల్టీ సాంకేతిక యాజమాన్య మెళకువల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేయడం పట్ల అధ్యాపక సిబ్బందిని అభినందించారు.

అనంతరం ముఖ్యఅతిథి, హర్యానా రాష్ట్రం, గురుగ్రామ్, మార్కెటింగ్‌అండ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్, మాజీ డైరెక్టర్, మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ డాక్టర్ ముకుల్ పి గుప్తా మాట్లాడుతూ స్టాండింగ్ అనేది ఇంపాక్ట్‌లేదాఇంపాక్ట్ ప్రభావం నుండి వస్తుందన్నారు. తప్పులు, అపోహలు, కొలిచి న ఇంపాక్ట్ కోసం ప్రణాళిక, ఫోర్స్ క్షేత్ర అన్వేషణ, ఇంపాక్ట్ వ్యూహాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు. ఇంపాక్ట్ సూచికలు, గ్లోబల్ మార్కెట్‌లో మంచి అవకాశాలను పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇన్‌స్టిట్యూట్‌లో సగటు అధ్యాపకుల వయస్సు అనుభవం కోసం బిజినెస్, తార్కిక నైపుణ్యాలు, వ్యక్తుల మధ్య మెళకువలు, వ్యూహాత్మక నైపుణ్యాల గురించి విద్యార్థి సంఘానికి, విద్యార్థి తమవిమర్శ నాత్మక ఆలోచనా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు. విద్యాపరమైన ప్రభావం (సంబంధిత లోటు), కార్యాచరణ ప్రభావం (చట్ట బద్ధత లోటు),ఎకోసిస్టమ్ ప్రభావం (ఆమోదయోగ్యత లోటు), ఆర్థిక ప్రభావం (ఆదాయలోటు), ఇమేజ్ ప్రభావం (రిఫరెన్స్ డెఫిసిట్)పై ఇన్‌స్టిట్యూట్ దష్టి పెట్టాలన్నారు. ఇన్‌స్టిట్యూట్ ప్రశంసలలో అధ్యాపకులు, వారి ప్రేరణ, స్వేచ్ఛ, నియంత్రణ, ప్రెషర్లు వారి ప్రభావం, చివరి ఫండ్స్, వారి ప్రొవైడర్లు అధ్యాపకులు ఇన్నిట్యూట్‌లోటును అధిగమించగలరన్నారు. అనుభవం జ్ఞానాన్ని తెస్తుంది కానీ కొత్త జ్ఞానాన్ని తీసుకురాదన్నారు.

ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్‌రెడ్డి, రీసెర్చ్, అకడమిక్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ ఆర్‌వీ.చలం, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ వి.నివేదితరెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్‌లు, కిట్స్ వరంగల్ 270 మంది ఫ్యాకల్టీ, ఎంబీఏ అధ్యాపకులు, డాక్టర్.జి.రత్నాకర్, డాక్టర్ పి.సురేందర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డాక్టర్ ఎస్.సారిక, శశాంక్, జైపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గము



నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

రాజీ మార్గమే రాజమార్గమని శతృత్వంతో సాధించేది ఏదీ లేదని వరంగల్-హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్‌లు, ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తులు కె.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి అన్నారు. జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని వారు శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనములో ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి మాట్లాడుతూ రాజీ పడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరై కేసును పరిష్కరించుకోవాలన్నారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.కష్ణమూర్తి మాట్లాడుతూ స్నేహపూరిత వాతావరణంలో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలని కక్షిదారులకు సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమన్నారు.

లోక్ అదాలత్‌లో కక్షిదారులు రాజీపడి ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తామన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వరంగల్ జిల్లాలో 9 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 6939 పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో సివిల్ 68 కేసులు, 22 ఎంవీటీపీ కేసులు, (రూ.1,60,29,000 /-) 6871 క్రిమినల్ కేసులు, 26 బ్యాంక్ పీఎల్‌సీ కేసులు (రూ.3,68,000/-) పరిష్కరించినట్లు తెలిపారు. హన్మకొండ జిల్లాలో 7 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 5362 పెండింగ్ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఇందులో 27 సివిల్ కేసులు, 19 ఎంవీటీపీ కేసులు (రూ.1,08,55,000/-), 227 క్రిమినల్ కేసులు, 35 బ్యాంక్ పీఎల్‌సీ కేసులు (రూ.17,83,520), పరిష్కరించినట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వివిద కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో-07, నర్సంపేట- 02 బెంచీలను, హన్మకొండ జిల్లాలో-06, పర్కాలలో-01 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో కక్షిదారులకు ఉచితంగా ఆహారము, త్రాగు నీరు అందజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు వై.సత్యేంద్ర, ఎం.వెంకటేశ్వరరావు, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి జె.ఉపేందర్ రావు, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.శ్రీనివాసులు, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలుకుర్తి ఆనంద్ మోహన్, వై.శ్యామ్ సుందర్ రెడ్డి, గవర్నమెంట్ ప్లీడర్ శ్యామ్ సుందర్, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

బస్టాండ్ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలోని పాత బస్టాండ్ స్థలమును ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోబడును అని వి బి ఓపి నాగేశ్వర్, రాపర్తి సోమయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ స్థలంలో శనివారం వరంగల్ 1 డిపో మేనేజర్ ఆదేశం మేరకు వి బి ఓ పి .నాగేశ్వర్ సిపిఎం నాయకులు రాయపర్తి సోమయ్య, కాట సుధాకర్, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి, హెచ్చరిక బోర్డులు నాటడం జరిగింది. వారు మాట్లాడుతూ బస్టాండ్ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన, ఆక్రమించాలని చూచిన ప్రభుత్వం నుండి కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని తెలియజేశారు. బస్టాండ్ స్థలాన్ని ఆక్రమించాలని ప్రయత్నాలు చేసినా చట్టపరి అయిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ తౌడు ఎల్లయ్య, పట్టపురి కష్ణ, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ లోనే పండంటి మగ బిడ్డ ప్రసవం

నవతెలంగాణ-దేవరుప్పుల



గర్భిణీ అంబులెన్స్ (108)లో ప్రసవించిన సంఘటన మండలంలోని మాదాపురం గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మాదాపురం గ్రామానికి చెందిన రఘాన్సీ (20) కి శనివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108 కు సమాచారం అంది ంచగా అంబులెన్స్ సిబ్బంది ఆమెను జనగామ మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గం మధ్యలో పురిటి నొప్పులు అధికమయ్యాయి. దీంతో అంబులెన్స్ లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటి బిల్ల బాలరాజు, పైలెట్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం తల్లి బిడ్డను జనగామ మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కుటుంబ సభ్యులు పలువురు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే టికెట్ మీకే

బచ్చన్నపేట మండల అభివృద్ధి పనుల గురించి రావాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా శనివారంవారి స్వగృహంలో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పుల్లిగిల్ల పూర్ణ చందర్ , బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి , మాజీ జెడ్పీటీసీ స్వప్న సాగర్ గౌడ్ , వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి , ఆలింపూర్ గ్రామ సర్పంచ్ నరెడ్ల బాల్ రెడ్డి , యూత్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ షబ్బీర్ అహ్మద్, కేసిరెడ్డిపల్లి ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్ , పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్ , మండల ఉపాధ్యక్షులు ఎండీ జావేద్ , కేసిరెడ్డి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కపర్తి హరిప్రసాద్ , నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి , నీల శ్రీనివాస్ , బొమ్మెన సందీప్ గౌడ్ , పిఎసిఎస్ డైరెక్టర్లు వేముల లక్ష్మణ్ గౌడ్ , కనుగాంటి బాలచందర్ తదితరులు ఉన్నారు.

గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి



నవతెలంగాణ-జనగామ

గిరిజనుల సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు పిలుపునిచ్చారు.ఈరోజు సేవలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్లో సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ దినోత్సవ సభ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్, సేవలాల్ సేన త్రిసభ్య కమిటీ సభ్యులు చినబాబు నాయక్, యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజారాం, సేవాలాల్ సేన రాష్ట్ర గిరిజన సంస్కతి కళాకారుడు డాక్టర్ ఎస్ పి నాయక్, మూడావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొని గిరిజనుల సంస్కతి సాంప్రదాయాల విలువలను గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ గిరిజన భాషకు లిపి ఏర్పాటు చేయాలని, గిరిజనుల జీవన విధానం ఆచార సాంప్రదాయాలను కాపాడాలని డిమాండ్ చేశారు.స్వాతంత్రం వచ్చి దాదాపుగా 76 సంవత్సరాల కాలం గడుస్తున్నా గిరిజనుల స్థితిగతులు మారలేదని అన్నారు. అలాగే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచాలన్నారు., జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ గిరిజన ముద్దుబిడ్డ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులకు కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలి అన్నారు. గిరిజన యువతి యువకులకు ప్రతి నెల రూ.5వేల గిరిజన నిరుద్యోగ భతి ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. గిరిజనులకు గిరిజన బంధు ప్రకటించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లో గిరిజనులకు ఉపముఖ్యమంత్రి అవకాశం కల్పించాలన్నారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివద్ధికై మినీ ఐటీడీఏలు ఏర్పాటు చేసి ఏజెన్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను ఆదరించండి



నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని, కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని టిపిసిసి వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోల్లపల్లి కష్ణ అన్నారు.. శనివారం పల్లె పల్లెల్లో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బిడ్డగా డాక్టర్ గా నన్ను ఆదరించి రానున్న ఎన్నికల్లో స్టేషన్ఘన్పూర్ నుండి పోటీ చేస్తున్నానని, మా విజయానికి ప్రతి ఒక్కరికి కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిక్షపతినాయక్, మాజీ ఎంపీటీసీ నారాయణ, ఉడుత గోపాల్, చెవ్వ ఆగయ్య, ఉర్ద అంజయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాళోజి సేవలు మరువలేనివి:టీఎస్ యుటిఎఫ్

నవతెలంగాణ-జనగామ

స్వాతంత్ర పోరాటం, నిజాం వ్యతిరేక ఉద్యమంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆందోళనలో ప్రత్యక్షంగానే కాకుండా తన పదునైన రచనలద్వారా ప్రజలలో పోరాటకాంక్ష ను రగిలించిన కాళోజీ సేవలు మరువలేనివని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, శ్రీనివాస రావు గారు అన్నారు. కాళోజీ నారాయణ రావు జన్మదిన సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్ లో ఉన్న కాళోజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించినవాడే నాకు ఆరాధ్యుడు అంటూ నిరంతరం ధిక్కార స్వరాన్ని వినిపించిన ప్రజాకవి ,మహాకవి కాళోజీ అని అన్నారు. హింస తప్పు ,రాజ్య హింస, మరీ తప్పు అంటూ సామాన్యుడే నా దేవుడంటూ ప్రకటించిన ప్రజాకవి బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కష్ణ , వివిధ మండలాల బాధ్యులు కనకయ్య , ఆగయ్య, ఉప్పలయ్య , నర్సింహులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి



నేడు ఐలమ్మ 38వ వర్ధంతి
పాలకుర్తి నుండి సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం
హాజరుకానున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ-పాలకుర్తి

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ముఖ్ ఆగడాలను ఎదిరిస్తూ వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తున్నాయి. 60 గ్రామాలకు అధిపతిగా ఉన్న విసునూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను ఐలమ్మ ఎదిరించింది. 1944లో విసునూర్ దేశ్ముఖ రాపాక రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా నిజాం పాలన విముక్తి కోసం పాలకుర్తిలో జీడి సోమయ్య నాయకత్వంలో ఆంధ్ర మహాసభకు అంకురార్పణ జరిగింది. ఐలమ్మ తను సాగు చేసుకుంటున్నా భూమిలో పంటలను సాగు చేసుకోగా పాలకుర్తి పట్వారి శేషగిరిరావు ఐలమ్మ కుటుంబం పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడు. ఐలమ్మ పండించిన ధాన్యాన్ని ఎడ్ల బండ్లపై తరలించేందుకు ప్రయత్నించారు. విసునూర్ దేశ్ముఖ గుండాల దుశ్చర్యలను ఐలమ్మ ధైర్య సాహసాలతో ప్రతిఘటించి పంటను కాపాడుకుంది. బాంచన్ అన్న చేతులతో బంధువులు పట్టి విసునూరు గుండాలను గడగడ లాడించింది. ఐలమ్మ ధైర్య సహసాలు ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని రగిలించాయి. మాన ప్రాణాలకు రక్షణ లేని నాటి రోజుల్లో ఎర్రజెండా అండతో గొడ్డలి పట్టుకొని విసునూర్ దొరను గడగడలాడించిన ధీర నారి అయిలమ్మ

ఐలమ్మ మరణం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన ఐలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ 1985 సెప్టెంబర్ 10న వీరమరణం పొందారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తిలో ఐలమ్మ అస్మారక భవనాన్ని నిర్మించారు. స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

పాలకుర్తిలో ఐలమ్మ కాంస్య విగ్రహం ఏర్పాటు

మార్కెట్ కు ఐలమ్మ పేరు భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడి ఈ ప్రాంత ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించిన ఐలమ్మ కాశ్య విగ్రహాన్ని సిపిఎం ఆధ్వర్యంలో అప్పటి ఎమ్మెల్యే నేటి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే,



తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు లు 2015 సెప్టెంబర్ 10న మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఆవిష్కరించారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన మార్కెట్ కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరును పెట్టారు.

నేడు ఐలమ్మ 38వ వర్ధంతి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్నలు శనివారం తెలిపారు.

పాలకుర్తి నుండి తెలంగాణ రైతాంగ
సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం
హాజరుకానున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

1946 నుండి 1951 వరకు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కీలక ఘట్టంగా మారింది. 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో నైజాం ఎస్టేట్ విలీనం కావడం చారిత్రక వాస్తవం. ఆనాడు ఉద్యమంలో సంబంధంలేని పార్టీలు, నాయకులు సాయుధ పోరాటం పై నేటికీ వక్ర భాష్యాలు చేస్తూనే ఉన్నారు. విముక్తి, విమోచన, విలీనం, విద్రోహం అంటూ ఎవరికి తోచిన నినాదాన్ని వారు ప్రచారం చేస్తున్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ముస్లింల నుండి విముక్తి కలిగిందని, తద్వారా విమోచన లభించిందని ప్రకటిస్తున్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఈరోజు వరకు కొనసాగించకుండా 1951లో ముగించడం ద్వారా విద్రోహం జరిగిందని మరికొందరు ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యతతో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పాలకుర్తి నుండి ప్రారంభించేందుకు సమాయత్తమయ్యారు. పాలకుర్తిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభంతో పాటు ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా పాల్గొంటారని సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న లు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఐలమ్మ వర్ధంతితో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-దేవరుప్పుల

బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ప్రముఖ సామాజికవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ధరావత్ తండా, ధర్మగడ్డ తండా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 50 మంది పెద్ద ఎత్తున శుక్రవారం హైదరాబాదులోని మంత్రుల నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.మంత్రి వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు.మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివద్ధి పథకాలను ప్రతి ఒక్కరికి చేర్చేల ప్రతి కార్యకర్త కషి చేయాలని అన్నారు.పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సుమచిత స్థానం గౌరవం ఉంటుందనిలి అన్నారు.లిపార్టీ బలోపేతానికి కషి చేస్తున్న యువ నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేకించి అభినందించారు.కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ముడ శంకర్.భూక్య యాకూబ్,భూక్య మంక్యా ,భూక్య యకన్న ,భూక్య సోమ్లు, సూరా రావు యకన్న, మలోతు రాజు, బానోతు కబిర ,భూక్య శ్రీను , లగ్గోని ప్రవీణ్,భూక్య సోమన్న ,భూక్య సైదులు , మామిడి సైదులు,జోగు సందీప్ , లాకవత్ రాము,భూక్య రెడ్డి , మాలోతు



సోమన్న, భూక్య సంతోష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. భూక్య శ్రీకాంత్ , బానోతురాహుల్ , హరి ,బలు నాయక్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల సమన్వయకర్త పల్ల సుందర్ రాంరెడ్డి , పిఎసిఎస్ డైరెక్టర్, కొత్త జలంధర్ రెడ్డి,సర్పంచ్ బానోత్ గేమా నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవా నాయక్, జనార్ధన్, మండల యువజన నాయకులు చంద్రగిరి సంపత్ గౌడ్, జోగు శ్రీశైలం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేయండి



10న పాలకుర్తికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక
సీపీఎం జిల్లా కార్యదర్శి, మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

ఈనెల 10వ తేదీన పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మెకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం లోవీరనారి రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.నాడు దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ విప్లవ రైతంగ సాయుధ పోరాట కేంద్రంగా పాలకుర్తి నిలిచిందని విస్నూర్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను ఎదిరించి ఇక్కడ ప్రజలు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఎర్రజెండాలు చేతబూని పోరాటాలు కొనసాగించారని ఆ పోరాటంలో చిట్యాల ఐలమ్మ ముందు వరుసలో ఉండి ప్రజలకు ధైర్యం చెప్పి దొర ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తన భూమిలో పండిన పంటను భూస్వాములు లాక్కొని వెళ్తుంటే ఎర్రజెండా చేత భూమి వారిని తరిమి కొట్టిన చరిత్ర చిట్యాల ఐలమ్మది అని కొనియాడారు. నేటి యువత చిట్యాల ఐలమ్మ చరిత్రను తెలుసుకొని వారి ఆశయాల కోసం ముందుకు సాగాలని కోరారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 10వ తేదీన పాలకుర్తి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఐలమ్మ వర్ధంతి జరుగుతుందని వర్ధంతి సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు పాలకుర్తికి వస్తున్నారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య,రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్, లక్ష్మణ్, నరేష్, అశోకు, తదితరులు పాల్గొన్నారు.

కాళోజి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్టా రెడ్డి

నవతెలంగాణ-జనగామ

ప్రజా కవి కాళోజి నారాయణరావు ఆశయాలను ఆయన సాహిత్యం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్దామని జిల్లా కేంద్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్టా రెడ్డి అన్నారు. ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్టా రెడ్డి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కష్టారెడ్డి మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలం నుండి తెలంగాణ ఉద్యమంలో తన రచనల ద్వారా ఉద్యమ స్ఫూర్తి కలిగించిన వ్యక్తి ప్రజా కవి కాళోజి నారాయణరావు అని గుర్తు చేసుకున్నారు. యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాళోజి సాహిత్యంలో తెలంగాణ యాస, భాషల ఔనిత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ వైతాళికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా



సాహితి సంపాదకులు అడ్వకేట్ కర్ర ఎల్లారెడ్డి, సాహితీ ప్రియులు బిక్షపతి, గ్రంథ పాలకుడు రాంచందర్ నాయక్, గ్రంధాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పాలకుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా రాజశేఖర్ గౌడ్ దరఖాస్తు



నవతెలంగాణ-దేవరుప్పుల

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పాలకుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ దరఖాస్తు శనివారం చేసుకున్నాడు.ఈ సందర్భంగా రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేది బీజేపీ మాత్రమేనని రాష్ట్రంలో,పాలకుర్తి నియోజకవర్గంలో ఈ రాజకార్ల పాలనకు ముగింపు పలకడం ఖాయమని, నరేంద్ర మోడీ అభివద్ధి పనులు పాలకుర్తి ప్రజల సంపూర్ణ మద్దతుతో పాలకుర్తిలో బిజెపి జెండా ఎగరేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పెద్దగొని రాజు,జిల్లా నాయకులు దుడల అరవింద్,దోమకొండ సంతోష్,సంగి రాజు,గొడిశాల రంజిత్,బబ్బురి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలుకుదాం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రజా వ్యతిరేక పాలనకు కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ముగింపు పలకాలని టిపిసిసి (వైద్య విభాగం) ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం అగ్రనేతలు ప్రకటించిన డిక్లరేషన్ ల గురించి ప్రజలకు వివరించారు. ప్రచారంలో భాగంగా ఆ గ్రామంలో రెండో వార్డు రోడ్డుపై నిలిచిన నీటి సమస్యపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ పాలనలో అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ముందుకు సాగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతో ముఖ్యమని, ప్రజలు కేసిఆర్ పాలనపై విముఖతతో ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తే మట్టెలు అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని పడమటి కేశ్వాపురం శివారు గ్రామమైన జేయ్యాల, గ్రామానికి చెందిన సుండు లక్ష్మి-కనకయ్య కుమార్తె చి.ల.సౌ. నైలుష వివాహానికి చల్లా శ్రీనివాస్ రెడ్డి శనివారం పుస్తే, మట్టెలు, కొంత డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమం లో రాజుపేట గోపాల్, ప్రశా ంత్, శివ, రాజేష్, బస్వరాజు కరుణాకర్ పాల్గొనగా ఈ సందర్భంగా అమ్మా యి తండ్రి సుండు కనకయ్య హదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌సీసీ గ్రూప్ ఆధ్వర్యంలో 'సే నో టు ప్లాసిక్' పై అవగాహన

ముఖ్య అతిథిగా పాల్గొన్న సయ్యద్ సర్ఫరాజుద్దీన్



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ ఎల్బీ కాలేజ్ ఆడిటోరియంలో శనివారం ఎన్‌సీసీ గ్రూప్ వరంగల్ అధికారులు, సిబ్బంది, క్యాండెట్స్ స్పెషల్ పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ అధ్యక్షుడు, ఐడియల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారులు నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సే నో టూ ప్లాస్టిక్ అంశంపై సయ్యద్ సర్ఫరాజుద్దీన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన భాద్యత అందరిదని, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు రాజేష్ కౌషిక్, సిబ్బంది, క్యాండెట్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాజ్యాన్ని స్వాగతిద్దాం

నవతెలంగాణ-జఫర్ గడ్



తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాన్ని స్వాగతిద్దామని టి.పి.సి.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (వైద్య విభాగం) డాక్టర్ బోల్లెపల్లి కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కొలువైనా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కష్ణ మాట్లాడుతూ జఫర్గడ్ మండల కేంద్రంలోని గుట్టపై కొలువైన వేల్పుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆర్యవైశ్యుల సమక్షంలో పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (వైద్య విభాగం) డాక్టర్ బొల్లెపల్లి కష్ణ పాల్గొని భక్తులకు వివిధ ప్రసాదాలను వడ్డించి వారితో సహ పంక్తి భోజనం చేసినారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండలం మాజీ పార్టీ అధ్యక్షులు సిహెచ్ కష్ణమూర్తి, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు రేవూరి రమేష్, మండల అధికార ప్రతినిధి హబీబ్ ఖాన్,జఫర్గడ్ గ్రామ శాఖ అధ్యక్షులు సీనయ్య, గ్రామ ఉప సర్పంచ్ లతా- యాదగిరి,డాక్టర్ సోమనరాయన,దొడ్డ రమేష్ ,సీనియర్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ సవారి ఆరోగ్యానికి దారి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

సైక్లింగ్ సవారితో ఆరోగ్యానికి దారి పడినట్లు అవుతుందని సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి అన్నారు. శనివారం మండలంలోని చాగల్లు గ్రామంలో ఎస్.కె. ఇవి మోటార్స్ నిర్వాహకులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్కే ఎలక్ట్రిక్ సైకిల్ షోరూంను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రతిరోజు కొద్ది సమయంలోనైనా సైకిల్ వ్యాయామం చేస్తే ఆరోగ్యం చక్కగా ఉంటుందని అన్నారు. నిర్వాహకులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైట్ ఫర్ హెల్తీ లైట్ నినాదంతో ఎలక్ట్రిక్ సైకిల్ షోరూమ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. కాలుష్య నివారణ, ఎలాంటి వ్యయ, ప్రయాసలకు లోను కాకుండా ఆరోగ్యం మెరుగుపరచుకోవడంలో సైక్లింగ్ ఎంతో ఉత్తమమని అన్నారు. ప్రతిరోజూ సైక్లింగ్ చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా శరీరానికి మంచి వ్యాయామం లభిస్తుందని, రోజూ కనీసం 30 నిమిషాల పాటు సైక్లింగ్ చేయడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారని అన్నారు. ప్రస్తుత బిజీ జీవితంలో సైక్లింగ్ ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఇనుగాల నరసింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సంజయ్ కుమార్ రెడ్డి, సుధాకర్, యాదగిరి, సన్నీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద, కొమరం భీమ్ విగ్రహాలకు స్థల పరిశీలన

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో స్వామి వివేకానంద కొమురం భీం విగ్రహల ఏర్పాట్ల కొరకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి స్థలాలను పరిశీలించారు శనివారం బస్టాండ్ ప్రాంతంలో పాలకవర్గ సభ్యులతో పర్యటించారు గతంలో ఇదే ప్రాంతాల్లో స్వామి వివేకానంద కొమరం భీమ్ విగ్రహాలు ఉండగా రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించి పక్కన పెట్టారు ఈ మేరకు బస్టాండ్ ప్రాంతంలో పున పరిశీలన కోసం స్థలాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, ఉపేందర్ , కౌన్సిలర్లు చిట్యాల జనార్ధన్ దండెబోయిన వెంకన్న నాయకులు, మంగళంపెల్లి రాజ్ కుమార్, ఉన్నారు.

గురువుకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని ఇనుగుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 1987- 1988 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమకు పాఠాలు బోధించిన గురువు పంజాల సత్తయ్య సారును చిన్న నాగారంలోని వారి స్వగృహంలో శనివారం నాడు శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా విద్యార్థులు సత్తయ్య సార్ కు పాదాభివందనాలు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్పిన గురువును ఎప్పటికీ మర్చిపోమని వారిని ఎల్లవేళలా తమ హృదయంలో గుర్తుంచుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెండం వెంకన్న, బైరు శ్రీనివాసు, గంజి శ్రీనివాస్ రెడ్డి, గాయపు జయపాల్ రెడ్డి, బండారు రాంరెడ్డి, ముత్యాల వెంకన్న, కందునూరి వెంకన్న, కీమా నాయక్, కందునూరి గీత, ఒద్దిరాజు పద్మ, రాజమణి, వరలక్ష్మి, సరోజన, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పెద్దవంగర

ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని మోత్య తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ సుధీర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి ఎర్రబెల్లి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆభివద్ధిపై ఇతర రాష్ట్రల ప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివద్ధి తెలంగాణ హయాంలో జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దానని పేర్కొన్నారు. కోట్లాది రూపాయలతో అనేక అభివద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బొమ్మకల్లు ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దస్రు నాయక్, భూక్యా యాకన్న, భూక్యా ప్రవీణ్, భూక్యా నరేష్, గుగులోతు నరేష్, గుగులోతు నవీన్ పాల్గొన్నారు.

కాళోజీ కవితలు స్ఫూర్తిదాయకం

ఎస్పీ గుండేటి చంద్రమోహన్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల గోడవను తన గొడవ గా భవిస్తూ అనేక కవితలు, సాహిత్యం వ్రాసి తెలుగు ప్రజలను చైతన్యం చేయడం తో పాటు తెలుగు ప్రజల చేత ప్రజాకవి గా పేరు తెచ్చుకున్న గొప్ప కవి శ్రీ కాళోజీ నారాయణ రావు అని, వారు రచించిన కవితలు మనకు ఎంతో స్ఫూర్తి దాయకం అని జిల్లా ఎస్పీ జీ. చంద్ర మోహన్ అన్నారు. శనివారం ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కవులలో కాళోజీ ప్రముఖులు తన యొక్క కవితలతో తెలంగాణ ప్రజలను ప్రభావితం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఎంతో కషి చేశారని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో లోను,రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం లోను పాల్గొని తన కవితలతో ప్రజలను చైతన్యం చేశారని తన జీవితం మొత్తం ప్రజాకవిగానే మన్ననలందుకొన్న మహనీయుడు అని , ప్రధానంగా స్వతంత్ర దష్టి , స్వతంత్ర భావన కాళోజీ కవిత్వానికి వ్యక్తిత్వానికి వన్నెతెచ్చాయి అని తద్వారా . భారత ప్రభుత్వం లిపద్మ విభూషణ్‌లి " బిరుదుతో సత్కరించడం జరిగిందని అన్నారు. ప్రజల గొడవను తన గొడవ గా భావించి పోరాడిన మహాశాలి అందుకనే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుని పుట్టిన రోజును తెలుగుభాష దినోత్సవం గా జరుపుటకుంటుంది. అని అన్నారు. తెలంగాణ పై వారికి ఉన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని , భవిష్యత్ తరాలకోసం అనునిత్యం ప్రతి ఒక్కరు కష్టపడాలని, భావి తరాల కోసం బంగారు బాట వేయాలని పోలీస్ శాఖ సిబ్బందికి జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ రమాకాంత్, డి.సి.ఆర్.బి. సీఐ శ్రీనివాస్ ,ఆర్.ఐలు భాస్కర్,అనిల్,సౌమ్యల్లు,ఆర్.ఎస్.ఐలు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాకవి కాళోజీ నారాయణ రావు కు కా లోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు శనివారం కాళోజి జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కాళోజీ నారాయణ రావు విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల అందజేశారు ఈ కార్యక్రమంలో అంబరీష , కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్ దండెబోయిన వెంకన్న , కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ , వెంకట్ రెడ్డి , వెంకటయ్య , మైస నాగయ్య , మైస శ్రీనివాస్ , అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగు భాష అభ్యసన అభివద్ధి వేదిక (LIFT) ఆవిర్భావం.

మహబూబాబాద్ లో జిల్లాలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు తెలుగు భాషా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో (కాళోజీ జయంతి) తెలంగాణ భాషా దినోత్సవం రోజున శనివారం తెలంగాణ భాష అభ్యసన అభివద్ధి వేదికను ఏర్పాట చేసినట్లు నూతన అధ్యక్షులు ఆకుర్తి సురేష్ తెలిపారు వేదిక అధ్యక్షులుగా ఆగుర్తి సురేష్ , ప్రధాన కార్యదర్శిగా తండా హరీష్ , గౌరవ అధ్యక్షులుగా



మద్దెల రమేష్ ఏకగ్రీవంగా ఎంపిక అయినట్టు తెలిపారు . ఉపాధ్యాయులందరూ తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు ఆగుర్తి సురేష్ మాట్లాడుతూ "ఈ వేదిక అనేది రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల్లో నేడు ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా ప్రతి పాఠశాలలోని విద్యార్థుల్లో ఈ వేదిక ద్వారా భాషా నైపుణ్యాలు పెంపొందించుటకు, పాఠశాల స్థాయిలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా భాష నైపుణ్యాల పెంపుదలకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఇది కేవలం తెలుగు ఉపాధ్యాయుల కోసమే ఏర్పాటు చేసిందని ఇందులో ప్రతి తెలుగు ఉపాధ్యాయుడు భాగస్వాములు అని ప్రతి తెలుగు ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో తెలుగు భాష నైపుణ్యాలను పెంపొందించడం కషి చేయాలని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ తెలుగు ఉపాధ్యాయులు వారి అభిప్రాయాలను పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు డి ఐలయ్య వనజ, కీర్తన, ప్రదీప్ , కొలిపాక శ్రీనివాస్ ,వీరేశం, రవీందర్ వీరేందర్, కిష్టు,శ్రీనివాస్ ప్రభాకర్, వీరస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



దళిత అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

నవతెలంగాణ-మరిపెడ

దళిత అభివద్ధి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం

మరిపెడ మండలోనీ వీరారం గ్రామంలోని ఎస్సీ మాల కాలనీకి చెందిన 30 కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు, స్థానిక సర్పంచ్ అజ్మీర పద్మ హరినాయక్, ఎంపీటీసీ అజ్మీర జిక్కి నారాయణ, మాజీ సర్పంచ్ దుస్స నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిడాల మునేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లం నర్సయ్య, జెట్టి మల్లయ్య, వార్డు సభ్యులు పోకబత్తిని చినవీరయ్య, మాజీ వార్డు సభ్యులు గుండె నాగభూషణం ఆధ్వర్యంలో మండలంలోని బీచ్ రాజ్ పల్లి గ్రామం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ నేతత్వంలో బిఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు. వీరందరికీ గులాబీ కండువాగా కప్పి నవీన్ రావు వారిని పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవీన్ రావు మాట్లాడుతూ దళిత బంధు పథకం తో దళితులు ఆర్థిక అభివద్ధి సాధించడానికి ఎంతో ఉపయోగపడుతుందని దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాల ని ఆయన కోరారు. కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లో చేరిన వారిలో దాసరి చంద్రయ్య, బూరుగుల ఉపేందర్, దాసరి మంగయ్య, బల్లెం మంగయ్య, బల్లెం వెంకన్న , గాజుల వెంకన్న గాజుల మల్లయ్య, కుటుంబాలకు చెందిన తదితరులు ఉన్నారు.

ఆదర్శప్రాయుడు మావో

సీపీఐ(ఎంఎల్) ప్రజాబంత డివిజన్ కార్యదర్శి వీరన్న

నవతెలంగాణ-తొర్రూరు

ప్రపంచ పీడిత ప్రజలకు తన ఆలోచన ద్వారా విముక్తి, పోరాటాలకు ఆచరణలో మార్గదర్శిని గా నిలిచిన కామ్రేడ్ మావో ఆదర్శప్రాయుడని సిపిఐ (ఎంల్)ప్రజాపందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముజంపల్లి వీరన్న అన్నారు. శనివారం తోరూరులో మావో 47 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి దారి వ్యవస్థ, సామ్రాజ్యవాద దశకు చేరిన కారణాలు వెనుకబడిన దేశాల ప్రజలు తమపై దోపిడీ అణిచివేతలను ఎదుర్కొనటానికి చెప్పిన సిద్ధాంతం గొప్ప ప్రేరణగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్ అనుసరిస్తున్న నియంతత్వ విధానాలతో ప్రజా సమస్యలు గాలికిపోయి అధికారమే లక్ష్యంగా కుట్రలు, కుయుక్తులు చేస్తున్నారని విమర్శించారు.దీనికి వ్యతిరేకంగా ప్రజానీకం పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాలు, బీమా, పుల్లయ్య శంకర్, వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ....

నర్సింహులపేట : మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మరియు "అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం" ఆధ్వర్యంలో మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో 47వ వర్థంతిని జరపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ, అధిక జనాభా కలిగిన చైనా చాలా వెనుకబడి ఆహారము నీరు దొరకక, ఎలాంటి మౌలిక వసతులు లేక ప్రజలు ఆకలితో అలమటించేవారు. అటువంటి దేశాన్ని తన సైదాంతిక పోరాటపటిమతో గెరిల్లా యుద్ధ పంథాలో నడిపించి చైనాను విముక్తం చేసిన మహా నాయకుడు అని అన్నారు. ప్రజాపంథా పార్టీ సీనియర్ నాయకుడు, "అ. భా. ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం" జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెనుకబడిన ఫ్యూడల్ భూస్వామ్య దేశాలకు మార్క్స్ జాని అనువయించి సాయుధ గొరిల్లా పోరాటపంథాతో ఎలా దేశాన్ని విముక్తం చేయవచో నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా నిరూపించి కోట్లాది పీడిత ప్రజల జీవితాన్ని మార్చిన మహా నాయకుడు కామ్రేడ్ మావో అన్నారు. కార్యక్రమంలో రమేష్, రాజు, మహేష్, కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : అశేష ప్రజానీకాన్ని సమీకరించి పదివేల మైళ్ళ లాంగ్ మార్చ్ నిర్వహించి చైనాలో మావో నాయకత్వన విప్లవాన్ని విజయవంతం చేసి ప్రపంచ దేశాలకు విప్లవ వారసత్వాన్ని అందించిన గొప్ప విప్లవ కమ్యూనిస్టు మావో అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు బూర్క వెంకటయ్య అన్నారు. మావో 47వ వర్ధంతి సందర్భంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం పాలడుగు కష్ణ స్మారక భవనం న్యూ డెమోక్రసీ కార్యాలయంలో మావో



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అంతిమంగా భూమిభక్తి దేశ విముక్తి కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, పార్టీ నాయకులు దేవులపల్లి మంగన్న, జిట్టబోయిన వీరేశం,రమ, స్వప్న, లచ్చిరాం, సరోజన తదితరులు పాల్గొన్నారు..

బయ్యారం : మార్కిస్టు మహోపాధ్యాయులు, జన నేత మావో 47వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థలం వద్ద సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో మావోకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజా పందా బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ..భారత దేశం దోపిడి నుండి విముక్తి కావాలంటే విప్లవపందే సరైన మార్గం అని అన్నారు. చైనా దేశంలో భూస్వాముల దోపిడి పీడనం నుండి మావో విముక్తి చేసి సమ సమాజాన్ని స్థాపించాడని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ఇండియాని భారతిగా పేరు మార్చిన అంత మాత్రాన మార్పు రాదని వ్యవస్థ మారాలని దోపిడీ పీడన అణచివేత లేని నూతన వ్యవస్థ రావాలని అప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుందని అన్నారు. దేశంలో రోజు రోజుకు మతోన్మాద రాజకీయాలు బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు. కులాల మతాల మధ్య చిచ్చులు రేపుతూ ప్రజల మధ్య విభేదాలు సష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాపందా వెలుగులో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద సంయుక్త మండల కమిటీ నాయకులు జక్కుల యాకయ్య, పూజారి లచ్చయ్య టౌన్ కమిటీ నాయకులు ముత్యాల భద్రయ్య, బత్తుల ధనంజయ, చిన్నం రమేష్, జల్లి వెంకన్న, గండు గుట్టయ్య, వాసంశెట్టి అప్పయ్య నారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జానీ, రమేష్, దుర్గయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

సంయుక్త కిసాన్ మోర్చా ఎస్.కేయం ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యవర్గ సమావేశం మండలంలోని కస్తూరి నగరంలో మండల అధ్యక్షులు పూనం బిక్షం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..చారిత్రాత్మకమైన రైతాంగ పోరాటం ఫలితంగా మోడీ సర్కార్ రైతాంగానికి లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాలు కాస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం వెళ్లవచ్చుతున్నాడని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, రైతే దేశానికి వెన్నుముకని చెప్పిన ప్రధాని మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయన ఎద్దేవ చేశారు. మోడీ సర్కార్ కు చిత్తశుద్ధి నిజాయితీ ఉంటే ఇప్పటికైనా రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని కాపాడాలంటే వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధుల కేటాయింపులు పెంచాలని, ప్రకతి వైపరీత్యాల వలన కరువు వరదలు అనేక రకాల చీడపీడనల వలన పంటలు నష్టపోయిన రైతాంగానికి అందవలసిన ఫసల్ బీమా యోజన పథకాన్ని కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా అమలు పరుస్తున్నారని అన్నారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని సవరించి సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రకతి వైపరిత్యాల వలన పంటలు, పొలాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు అన్ని పంటలకు భీమా పథకాన్ని అమలు చేస్తూ రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కుటుంబాలను అప్పుల ఊబి నుండి విముక్తి చేయడానికి రుణ విముక్తి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర శాసన చట్టం తీసుకువచ్చి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని, ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతాంగానికి తక్షణసాయంగా ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం రైతాంగం ఐక్యంగా మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి తోకల వెంకన్న, చింత వెంకన్న, రామచంద్రుల మురళి, బానోతు హెూలీ, చందు వీరన్న, నారాయణ, పుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు విలువలను కాపాడుకోవాలి...!

తొర్రూరు ఆర్డీవో జి నరసింహారావు

నవతెలంగాణ - మరిపెడ

అత్యంత విలువైనది ఓటు హక్కు దానిని కాపాడుకోవాలని తొర్రూర్ ఆర్డీవో జి నరసింహారావు అన్నారు. శనివారం సోషల్ వెల్ఫేర్ గురుకుల జూనియర్ కళాశాల లో విద్యార్థులకు ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్డీవో నరసింహారావు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని అట్లాగే కొత్తగా ఓటు వేసేవారు తన ఓటును దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు విలువ గురించి అవగాహన కల్పించాలని వారిని కోరారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి ఓటు ఒక ఆయుధమని అభ్యర్థులు నచ్చని యెడల నోటకు ఓటు వేసుకోవడానికి భారత ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిన విషయం తెలిసిందే అన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కుమీద అవగాహన కలిగి ఉండటానికి భారత ఎన్నికల కమిషనర్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి పిడి సన్యాసియ్యమరిపెడ, కొరవి, సిరోల్, తహసిల్దార్లు సైదులు, దామోదర్, సునీల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఇంటర్నేషనల్ మౌంట్నర్ భూక్యా యశ్వంత్ నాయక్, ఎలక్షన్ డీటీ భూక్యా నందా నాయక్, రెవెన్యూ , మున్సిపల్ సిబ్బంది,అధ్యాపక బందం విద్యార్థులు ఉన్నారు.

వ ు ు ని ్స ప ల్ కార్మికులకు చీరల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా .. నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మున్సపాల్ సానిటేషన్ మహిళా సిబ్బంది సుమారు 60 మందికి ఎమ్మెల్సీ రవీందర్ రావు సతీమణి సంధ్య రాణి చేతుల

ఎం.పి. వద్దిరాజు రవిచంద్ర నిధులతో అంబులెన్స్ ఏర్పాటు

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల పరిధిలో ఉన్న ప్రజానీకం అత్యవసర పరిస్థితులలో మెరుగైన వైద్యం పొందే క్రమంలో ఇబ్బందులు తలెత్తకూడదనే సదుద్దేశంతో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహకారం తో ఏర్పాటు చేసిన "నూతన 108 అంబులెన్స్" సేవలను నేడు మానుకోట అభివద్ధి ప్రధాత, మనందరి ప్రియతమ నాయకులు మహబూబాబాద్ ఎమ్మెల్యే. బానోత్ శంకర్ నాయక్ ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఇవాళ ఈ గ్రామంలో వద్దిరాజుల జన్మించినందుకు ఈ గ్రామ రుణం,ఈతల్లి రుణం తీర్చుకోవాలి. ఈ గ్రామ ప్రజలను కాపాడుకోవాలి. అంబులెన్స్ దాదాపు 25 లక్షల రూపాయలు గల అంబులెన్స్ అందజేయడం చాలా గొప్పదైన అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాస్పటల్ కాంపౌండ్ నిర్మించడానికి పది లక్షల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. దానితోపాటు ఎమ్మెల్యే నిధులనుండి 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే అందజేయడం జరిగింది.అలాగే మన ఇనుగుర్తి మండలానికి పోలీస్ స్టేషన్ మరియు ఎంపీడీవో ఆఫీసులు కూడా త్వరలోనే వస్తుంది ఇనుగుర్తి మండలం కావడం కోసం నేను ఎంత కష్టపడ్డానో ఆ భగవంతునికి తెలుసు, కింద భూదేవికి తెలుసు, కాబట్టి వేరే పార్టీ వాళ్ళ కూడా ఈ ఒక్కసారి మంచి మనసుతోటి మీ అమూల్యమైన ఓటు మీ పవిత్రమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు జీవితంలో మంచి జరుగుతుంది ఆ భగవంతుడు కూడా మంచి అదేవిధంగా పేద ప్రజల నిర్దేశించుకుని ఇప్పటికే ఐదు స్కీమ్లు ప్రవేశపెట్టడం జరిగినది. అందులో గహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్, దళిత బంద్, బీసీ బంద్, మైనార్టీ బంద్, గొర్ల కురుముల, సోదరులకు గొర్లివ్వడం లాంటి స్కీములు ప్రవేశ పెట్టడం జరిగింది. ఇలా దాదాపుగా 12 కోట్ల రూపాయలు ఇనుగుర్తి మండలానికి కేటాయించడం జరిగింది. కానీ ఇనుగుర్తి పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపుగా 76 సంవత్సరాలలో 46 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ 14 సంవత్సరాలు పరిపాలించిన తెలుగుదేశం పార్టీ ఏ పార్టీ పనిచేయలే కానీ ఇప్పుడున్న పార్టీ టిఆర్ఎస్ పార్టీ చేసి చెబుతుంది అలాగే నా రైతు సోదరులకు 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, వికలాంగుల పింఛన్లు,కళ్యాణ్ లక్ష్మి, ఇలా చెప్పుకుంటూ పోతూ అనేక మైనటువంటి స్కీములు ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రతి దళిత బిడ్డకు ఈ స్కీములు పథకాలు అందించడమే బిఆర్ఎస్ లక్ష్యం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి



కానీ కొంచెం ఓపికతో ఉండాలి అని అన్నారు. మన కేసీఆర్ మూడోసారిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మన గడ్డ పోరాటాల గడ్డ మానుకోట గడ్డ ఈ గడ్డపై గులాబీ జెండా ఎగరడమే మన ప్రధాన లక్ష్యం. అదేవిధంగా వద్దిరాజు సోదరులు ఈ యొక్క గ్రామాన్ని భావితరాలు చెప్పుకునే విధంగా తీర్చిదిద్దాలని అభివద్ధి పథంలో ముందుకు వెళ్లాలని వారిని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాద్ జిల్లా డిఎంహెచ్ఓను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్ , ఇనుగుర్తి మండల ఎమ్మార్వో సూర్యనారాయణ,ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పిటిసి రావుల శ్రీనాద్ రెడ్డి ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ నీలం సుహాసిని దుర్గేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ తొర్రూరు వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ దికొండ వెంకన్న , శ్రీ రామగిరి పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, కేసముద్రం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, డిఎంహెచ్ ఓ అంభరీష్, స్థానిక సర్పంచ్ దార్ల రామ్మూర్తి వీరితో పాటు ఇనుగుర్తి మండల పరిధిలోని అన్నిగ్రామాల సర్పంచులు అయ్యగారి పెళ్లి గ్రామ సర్పంచ్ మామిడి శోభన్, చిన్న్య తండా సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్ర, వీరారెడ్డిపల్లి సర్పంచ్ రాము నాయక్ , కోమటిపల్లి సర్పంచ్ నీలం యాకయ్య ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షడు బేతమల్ల చంద్రయ్య, ఎంపీటీసీలు పింగిలి రజిత శ్రీనివాస్, మాలోత్ మంజుల మంగ్య ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ పార్టీ కార్యదర్శి గండు నాగన్న, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పిహెచ్సి సిబ్బంది మరియు కార్యకర్తలు, టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మరిమిట్ట గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి బంధాలగడ్డ తండా వరకు బిటి రోడ్డు మంజూరి సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భానోతు శంకర్ నాయక్ చిత్రపటానికి మర్రిమిట్ట గ్రామ భరాస పార్టీ అధ్యక్షులు గూగుల్ లోతు జనార్దన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే మున్నా, వార్డు సభ్యులు నునావత్ కిషన్, బానోతు వెంకన్న ,దార రఘు, బానోతు విజయ్, సీనియర్ నాయకులు వాసం వీరస్వామి భ్రూస నాయకులు పాల్గొన్నారు

పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్

నవతెలంగాణ-చిన్నగూడూరు

జిల్లా కేంద్రంలో పాత్రికేయుడిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కట్ల రాజు తండ్రి కట్ల సత్తయ్య కొద్ది రోజుల క్రితం మతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కట్ల రాజు స్వగ్రామమైన మండల కేంద్రానికి వచ్చి రాజు కుటుంబాని పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.వీరి వెంట వైస్ ఎంపీపీ వీరయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు మల్లయ్య ఉన్నారు.

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ డిప్యూటీ సెక్రెటరీ మంజునాథ్ బృందం స్థల సేకరణకై జిల్లాలో శనివారం పర్యటించారు. ఈసందర్భంగా జిల్లాలో కేంద్రీయ విద్యాలయం స్థాపనకు అనువైన స్థలాలను బండారుపల్లి, జగ్గన్నపేట, ఇంచర్ల లో స్థలం పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కే సత్యపాల్ రెడ్డి ములుగు తహసిల్దార్ ఎస్.విజయభాస్కర్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తిక్క ప్రవీణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన తిక్క ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శనివారం జిల్లా కేం ద్రంలో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్న లిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన సమ్మయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు తిక్క ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన సమ్మయ్యకు, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మారపల్లి మల్లేష్, బందెల రాజశేఖర్, జిల్లా నాయ కులు ఎర్రం సతీష్ కుమార్, చెరుకు సుధాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మోకిడి చిరంజీవి, జిల్లా కోశాధికారి కడపాక రవి, అధికార ప్రతినిధి రడపాక రమేష్, ముఖ్య సలహాదారులు అకుదారి సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీ లను తరిమికొట్టండి



నవతెలంగాణ-వెంకటాపురం

మతోన్మాద బీజేపీ పార్టీని దేశం నుంచి తరిమికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం లో వంకా రాములు అధ్యక్షత న జరిగిన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశంలో బిజెపి పార్టీ అధికారం లో ఉండి దేశంలో ఉన్న ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు.దేశంలో, రాష్ట్రంలో పాలక పార్టీలను ఓడించాలని పిలుపనిచ్చారు. గిరిజనుల కోసం,పేదలకోసం, ఉద్యమాలు చేస్తున్న సీపీఎం పార్టీని ఈ నియోజకవర్గంలో ప్రజలు ఆదరించాలని కోరారు. ఈసమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా నాయకులు గ్యానం వాసు, వంకా . రాజేందర్, సత్యం, రాంబాబు, మాణిక్యం, శ్రీను, విజయ్, పోశాలు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అవరోధించవచ్చు: ఎస్పీ

కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ సివిల్ ఎస్సై సాధించిన వెంకటేష్



నవతెలంగాణ-ములుగు

పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అవరోధించవచ్చునని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ పట్టుదలతో సివిల్ ఎస్సై సాధించిన బి.వెంకటేష్ శనివారం ఎస్పీ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు.స్పెషల్ పార్టీలో విధులు నిర్వహిస్తున్న బి వెంకటేష్ కొత్తగూడెం వాస్తవ్యుడు బీటెక్ గ్రాడ్యుయేషన్ ముగించుకొని మొదటగా సివిల్ కానిస్టేబుల్ కు ఎన్నిక కాగా ఎస్సై సాధించాలన్న కలలు మాత్రం మరువలేదు. అందులో భాగంగా నిరంతరం శ్రమిస్తూ పట్టుదలతో చదివితే ఎంతటి విజయాన్ని అయినా సాధించ వచ్చునని ములుగు జిల్లా నందు స్పెషల్ పార్టీ టీం లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి వెంకటేష్ నిరూపించారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి విడుదల చేసిన ఎస్ఐ ఫలితాలలో అన్ని దశలలో ఎన్నికయి 213 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఫుట్బాల్ క్రీడలో గోల్డ్ మెడల్ సాధించి స్పోర్ట్స్ కోటాలో సివిల్ ఎస్సై ఉద్యోగం సాధించాడు.వెంకటేష్ మాట్లాడుతూ తను ఈ ఘనతను సాధించడానికి తన ఉన్నతాధికారుల సహాయం ఎంతగానో ఉందని. జిల్లా ఎస్పీ చదువుకునే వారిని అమితంగా ప్రోత్సహిస్తారని తెలియ చేస్తూ ఎస్పీ కు ఉన్నతాధికారులకు కతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



నవతెలంగాణ-ములుగు

నాటు సారాయి కాస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్, అధికారులతో కలిసి శని వారం మండలంలోని పాపయ్య పల్లి గ్రామంలో గుడుంబా స్థానా లపై దాడులు నిర్వహించారు. అనంతరం సైబర్ క్రైమ్ నేరాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని, రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలను అడ్డుకునేందుకు అవగాహనతో పాటు అప్రమత్తత కూడా అవసరమని ఎస్సై వివరించారు. కాగా ఎక్సైజ్, పోలీస్ అధికారుల దాడుల్లో వందలాది లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

రూరల్ డెవలప్మెంట్ ఆధ్వ ర్యంలో మండలంలోని ఇప్పలగడ్డ సోమలగడ్డ పస్రా గ్రామా లలో శనివారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. డాక్టర్ రమేష్ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహి ంచారు 96 మంది రోగులకు బిపి షుగర్ రక్తహీనత మలేరియా వైరల్ ఫీవర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రమేష్ ప్రజలకు ఆరోగ్యం పట్ల తీసు కొనవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. సీజన్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో, వ్యాధులు వచ్చే అవ కాశాలు ఉన్నందున వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ ఓ లక్ష్మి, హెచ్ ఓ తిరుమల, మరియు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు..

ఐటీడీఏ ఉద్యోగ నియామకాలను గిరిజనుల చేత భర్తీ చేయాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఐటీడీఏలోని 29 శాఖలలో వంద శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ పోస్టులను భర్తీ చేయాలని ఆదివాసీ ఉద్యోగుల సంఘం జాక్ కమిటీ కన్వీనర్లు చౌలం వెంకటేష్, మైపతి సంతోష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన భవనంలో ఐటీడీఏ పరిధిలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, నిరుద్యోగులతో జరిగిన సమావేశంలో జాక్ కన్వీనర్లు మాట్లాడారు. జీఓ నంబర్ 57 ప్రకారం ఐటీడీఏ పరిధిలో 14 మండలాల్లో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలులో ఉందన్నారు. ఐటీడీఏలో 29 శాఖలో ఉద్యోగాలు వందశాతం స్థానిక లోకల్ షెడ్యూల్ ట్రైబల్స్‌తో భర్తీ చేయాలన్నారు. వివిధ శాఖల్లో పనిచేసే కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరణించాలన్నారు. రిజర్వేషన్‌లో ఉమ్మడి మద్దతుగా తీర్మాణం చేశామన్నారు. కార్యక్రమంలో ఎట్టి వేణుగోపాల్, వంక నరేష్, పెనుక ప్రభాకర్, అరుణ్, మహేష్, బందాల సారయ్య పాల్గొన్నారు



వరదల వల్ల నష్టపోయిన బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది: ఎమ్మెల్యే సీతక్క

500 కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల వల్ల నష్టపోయిన బాధితులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారంనెస్టి, జె.సి.ఐ. సంస్థల సహాయ, సహకారాలతో వరద బాధితులకు 500 కుటుంబాలకు నిత్యావసర సరుకులు సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. పేదల కష్టాల్లో అండగా ఉండి పంచుకునేది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు గమనించాలని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజల కష్టాలను గట్టెక్కించే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఇండ్లు నీట మునిగి, పంట పొలాలు కొట్టుకుపోయి ప్రజలు నష్టపోయారని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి గ్రామానికి నేను నా వంతుగా స్వచ్ఛంద సేవా సంస్థల సహకారాలతో సహాయం చేస్తూ వచ్చానని అన్నారు. అలాగే వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశానని, అయినను ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయకుండా చోద్యం చూస్తు ందని అన్నారు. ప్రజల కష్టాల్లో ప్రజల డబ్బును కూడా పంపిణీ చేయకుండా అక్రమ ఆస్తులు సంపాదిస్తూ ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళా ఓట్ల కోసం ప్రజల దగ్గరకు వస్తున్నారని అన్నారు. బి.ఆర్.ఎస్.ప్రభుత్వం వరదల వల్ల ప్రాణాలు పోతుంటే అత్యవసర సేవలు కూడా అందించలేదని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక కుటుంబానికి నా వంతుగా కొంగు పట్టి అడిగి స్వచ్ఛంద సంస్థల ద్వారా నా వీలైన సహాయం చేశానని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతా రాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపా ధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, సర్పంచ్ మంగ ఎలెంద్ర - నరసింహ, వాసం కన్నయ్య, గ్రామ అధ్యక్షులు నాయిని వెంకన్న, వాసం బాబు, వాసం రాము, గాంధర్ల సాంబయ్య, గుండె శరత్, బల్లురి శ్రీను, రేగ కష్టారావు, రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలలో వచ్చిన అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్



నవతెలంగాణ-ములుగు

ఓటరు జాబితా సవరణ లో భాగంగా వచ్చిన అభ్యంతరాలన్నింటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం కలెక్టోరేట్ కార్యాలయం లో జిల్లాలోని 9 మండలాలు గంగారం, కొత్తగూడ ఎన్నికల అధికారులతో ఓటరు జాబితాలోని డబల్ ఎంట్రిలపై తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా జిల్లాలోని క్లస్టర్ల వారిగా ఓటరు జాబితాలలోని డబుల్ ఎంట్రిలను పరిశీలించారు. ఈసందర్భంగా ఇప్పటివరకు వచ్చిన అభ్యంతరాలు,ఫిర్యాదులు పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి, పోలింగ్ కేంద్రం, మండలాల వారిగా సమర్పించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా ఓటరు నమోదు, సవరణపై నిర్వహించిన ప్రత్యేక ప్రచార దినోత్సవాల సందర్భంగా వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులపై సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, జెండర్ రేషియో, 18- 19 సంవత్సరాల మధ్య వయసున్నవారు ఓటరు గా నమోదు చేసుకోవడం, ఓటరు అవగాహన కార్యక్రమాలు, జనాభా ప్రకారం 18 సంవత్సరాల వయస్సున్నవారు ఓటరు గా నమోదు శాతాన్ని పెంచాలని చెప్పారు. అలాగే గిరిజన, చెంచు ఓటర్ల నమోదు, 80 సంవత్సరాల పైగా ఉన్న వారి ఓటు వివరాలు, దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ల ఓటరు నమోదు పై దష్టి సారించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఏ ఈఆర్వోలు తనిఖీ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల ప్రింటింగ్ పై దృష్టి సారించాలని, ఓటరు ఆవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు.ఈ సమీక్షలో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, ఏఈఆర్వోలు, డిటి లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ పూర్ మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధకర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి శనివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు .కడార్ల రాజేష్, కడాంశ్రీకాంత్, కడార్ల రాజుకుమార్‌లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ గారు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, పి ఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం మహిళ ఇంచార్జి కేదారి గీత బాయి, మహిళ అధ్యక్షురాలు ఒడెటి స్వప్న, యూత్ మండల అధ్యక్షులు అలిమ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, యూత్ నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, మండల ఉపాధ్యక్షులు తార చందు, నాయకులు తాడకల రమేష్, మెరుగు లక్ష్మణ్, చిలుక రమేష్, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి ద్రోహం చేస్తే సహించేది లేదు: జెడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి



ప్రజా సేవకు అంకితమైన కుటుంబం మాది

కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

నవతెలంగాణ-తాడ్వాయి

బీఆర్ఎస్ పార్టీలో వుంటూ కోవర్టులుగా వ్యవహరిస్తూ, పార్టీకి ద్రోహం చేసే వారిని సహించేది లేదని ములుగు జడ్పీ చైర్పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి స్పష్టం చేశారు. శనివారం ఆమె తాడ్వాయి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దండుగుల.మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదట ఆమెను బిఆర్ఎస్ శ్రేణులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమె ఆమె మాట్లాడుతూ మైనార్టీలకు బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పిస్తున్నారని, తన గెలుపు కోసం అందరూ తనతో కలిసి రావాలని, కష్టపడి పార్టీ గెలుపు కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను సముచిత స్థానం కల్పిస్తానని ఆమె అన్నారు. తనతో కలిసి పనిచేసే ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యుడేనని, తనకు మండలంలోని ఎవరితో విభేదాలు లేవని ఎవరు అపోహ పడవద్దని నాటి నుండి నేటి వరకు తన కుటుంబం ప్రజాసేవకు అంకితమైన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం లో పార్టీ శ్రేణులు ముందుండాలని, సీఎం కేసీఆర్ గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీపీ గొంది వాణిశ్రీ, ఏటూరు నాగారం జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వాలియాబి, సర్పంచులు, గ్రామ శాఖల నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ అక్షర దీపిక కాళోజీ

గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

తెలంగాణ ఉద్యమ అక్షర దీపిక కాళోజి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... 1914 సెప్టెంబర్ 9 న జన్మించిన విశ్వ కవి కాళోజి వారి జన్మదినమును పురస్క రించుకొని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిన అన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కాలాన్ని గలాన్ని విప్పి పోరాడిన వ్యక్తి కాళోజి నారాయణరావు అని అన్నారు. అనంతరం జిల్లా లోని కవులు కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జయశంకర్ జిల్లా సరస్వతి సమితి అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, ఏ ఎం ఓ లక్ష్మణ్ , రాజ మల్లయ్య, జిల్లా పరీక్షల అసిస్టెంట్ సెక్రటరీ భద్రయ్య , జయశంకర్ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మహేష్ , కే సంజీవరావు, రాజ సమ్మయ్య, దుప్పటి మొగిలి, కవులు కళాకారులు పాల్గొన్నారు.

బ్యాక్ వాటర్ తో పంటలకు నష్టం

ఆందోళన చేపట్టిన రైతులు

నవతెలంగాణ-మల్హర్ రావు

అదనపు బ్యాక్ వాటర్ తో తమ పంట పొలాలు తీవ్రంగా యధేచ్ఛగా నష్టపోతున్నామని మండల కేంద్రమైన తాడిచెర్ల మానేరు పరివాహక ప్రాంతంలోని రైతులు శుక్రవారం ఆందోళన, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. ఇటు ఓసిపి నీరు ఉర చెరువులోకి వదలడం,అటు మానేరుపై చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టడంతో పొలాల్లోకి అదనపు నీరు చేరి పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడేళ్ళుగా పొలాలు నీట మునగడం తాము రెండు సార్లు నాట్లు వేయడం, నష్టపోవడం పరిపాటిగా మారిందని కన్నీరుమున్నీరైయ్యారు. ఇప్పటికైనా బ్యాంక్ వాటర్ తో పొలాలు నష్టపోకుండా ప్రభుత్వం, సంబంధించిన ఉన్నతాధికారులు శాశ్వత పరిస్కారం చూపాలని వేడుకొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కు సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో బీఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఎమ్మె ల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత బాయి, మహదేవ పూర్ బీఆర్ ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఓడెటి స్వప్నలు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా తమ నాయకుడికి ముందస్తు శుభాకాక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ గారు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, పీఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెం డ్యాల మమత మనోహర్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ మం డల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ యూత్ అధ్యక్షులు అలిం ఖాన్, సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్ , మండల నాయకులు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం వైపు అడుగులు వేయాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికం వైపు అడుగులు వేయాలని బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియోజకవర్గం మహదేవ్ పూర్ మండలం పలుగుల గ్రామంలో శ్రీ వీర ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం చేపట్టిన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని, స్వామివారి ఆశీస్సులతో మంథని, భూపాలపల్లి ప్రాంత ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారిని ఆలయ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులుగ్రామ సర్పంచి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక, మానసిక ధృఢత్వాన్ని ఇస్తాయి



నవతెలంగాణ-కోల్ బెల్ట్

క్రీడలు క్రీడాకారుల శారీరక దఢత్వంతో పాటు మానసిక దఢత్వాన్ని కూడా పెంపొందిస్తాయని భూపాలపల్లి ఏరియా ఇన్చార్జ్ జీఎం బండి వెంకటయ్య అన్నారు. శనివారం వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను స్పోర్ట్స్ కాలెండర్ లో భాగంగా జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో బాస్కెట్ బాల్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, మంచి ప్రతిభ కనబరిచి కంపెనీ స్థాయిలో, కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని సూచించారు. శనివారం జరిగిన బాస్కెట్బాల్ పోటీలలో కే టికె-5 జట్టు అంతిమంగా విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏటీఎం జోతి, డీజీఎం రవికుమార్, అజ్మీర తుకారం డీజీఎం (పర్సనల్), గౌరవ క్రీడల కార్యదర్శి రాజు డివై పీఎం, రవికుమార్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్, శ్రీనివాస్ స్పోర్ట్స్ సూపర్వైజర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జనరల్ కెప్టెన్ సిహెచ్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పోలం రాజేందర్



నవతెలంగాణ-కాటారం

ధరలు పెంచి నడ్డి విరిసిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి దేశాన్ని పాలించే హక్కు లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పోలం రాజేందర్ ప్రశ్నించారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పిస్తానన్న మోడీ ప్రభుత్వం హామీ ఏమైందని ప్రశ్నించారు. కాటార మండలం దంతాలపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. పేదలపై అనేక భారాలను మోపుతూ పన్నులు విధిస్తూ మోడీ ప్రభుత్వం పెద్దలకు, కార్పొరేట్ శక్తులకు మాత్రమే రాయితీ ఇస్తూ పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. గ్రామాలలో పంతం శాతం మరుగుదొడ్ల సౌకర్యం లేదని తెలిపారు. దేశంలో యువత 66 శాతం ఉన్నప్పటికీ ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆదివాసి గిరిజనులకు, పోడు రైతులకు 11 లక్షల 50 వేల ఎకరాల బోర్డు పట్టాలు ఇస్తామని చెప్పి నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలి ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. పోడు గ్రామాల జాబితాలో చేర్చినటువంటి గ్రామాలు అనేకం ఉన్నాయని, కనీసం సర్వేలు చేయని గ్రామాలు అనేకం ఉన్నాయని వారికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎలక్షన్ ముందు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమరశీల పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, ఆకుల లలిత, బెల్లంకొండ రాజు, సమ్మయ్య, రమ రమస్తు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలులో ప్రభుత్వం వైఫల్యం: ఎంపీపీ



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎలక్షన్ హామీలో భాగంగా రైతులకు లక్షలోపు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఈ సంవత్సరం ఆగష్టు 14 నుండి లక్షలోపు రుణమాఫీ చేస్తున్నటువంటి క్రమంలో రాష్ట్రంలో సగానికి పైగా రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమకాలేదు. రుణమాఫీ కాకపోవడంతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు ఆరోపించారు. శనివారం మండల కేంద్రములో మాట్లాడారు రైతులు బ్యాంకుల చుట్టూ తమ వ్యవసాయ పనులను సైతం వొదులుకోని రైతులు తిరుగుతున్నారని, ఒక్కో రైతుకు లక్ష వరకు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. లక్షలోపు బ్యాంకు లో అప్పు ఉన్న రైతులకు కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదన్నారు. మొదటగా రూ.99.999 వరకే మాఫీ అని చెప్పి తర్వాత లక్షవరకు మాఫీ చేస్తామన్నారని,అసలు లక్షలోపు ఉన్న రైతులకే ఇంకా సగం మందికి మాఫీ జరగాల్సి ఉండగా అది ప్రభుత్వం పక్కకు పెట్టడం జరిగిందన్నారు.బ్యాంకుల వద్దకు వెళ్లి బ్యాంకు అధికారులను అడుగుతే తమకేం తెలియదంటున్నారనిరైతన్నలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు రైతున్నల బాధను అర్థం చేసుకోని బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులను సంప్రదించి ఇప్పటికి మాఫీ వర్తించని రైతులను గుర్తించి తక్షణమే వారికి పరిష్కారం చూపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువాల స్వామి



నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలవాల స్వామి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశానికి మోతుకూరి కోటి అధ్యక్షత వహించగా స్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... ముందుగా వివిధ సంఘాలకు చెందిన సుమారు 35 మంది కార్మికులు సిఐటియు అనుబంధం ఎంప్లాయిస్ యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్టిజన్స్ ని కన్వర్షన్ చేయాలని అన్మాండ్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలని మరియు మీటర్ రీడర్స్ ని కనీస వేతనం జీవో నెంబర్ 11 ప్రకారం అమలు చేయాలన్నారు. జేఎల్ఎం టు ఏఎల్ఎం ప్రమోషన్స్ ఇవ్వాలని ఆర్టిజన్లను అనుభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా ప్రెసిడెంట్ కొసరి భాస్కర్, డివిజన్ ప్రెసిడెంట్ బత్తుల రాజేందర్, అడ్డూరి రాజేందర్, అంకుశావళి, విజేందర్, సమ్మయ్య ,రవి, హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్ రావు



దేశం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులకు జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,కోట రాజబాబు, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు గడ్డం క్రాంతి తోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటాం

నవతెలంగాణ-మల్హర్ రావు



అధైర్య పడవద్దు అండగా ఉంటామని కాటారం పిఎసిఎస్ చైర్మన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో దుంద్ర అనిల్ ఆత్మహత్యకు పాల్పడగా, కొడారి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఖర్చులపాలు కాగా .బాధిత కుటుంబాలను శనివారం నారాయణరెడ్డి పరామర్శించి, ధైర్యం చెప్పి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి చేయుతనిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ వెంకటేశ్వర్ రావు, ఓదెలు, చిన్న ఓదెలు, రాజీరు, విక్రమ్ రవి, బాపు, రాజేశ్, రాము, మల్లేష్ యాదవ్, రాజయ్య, ఆశయ్య పాల్గొన్నారు.

వైద్యురాలు లేక రోగుల అవస్థలు

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు యమున అందుబాటులో లేక పోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులు అవస్థలు పడుతున్నట్లు బెస్తగూడెం గ్రామానికి చెందిన రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం కోసం శనివారం రామారావు ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా డాక్టర్ లేరని తెలిపాడు. జ్వరాల బారిన పడిన తను ఇప్పటికి మూడు నాలుగు సార్లు ఆసుపత్రి రాగా ఎప్పుడూ కూడా డాక్టర్ లేరని దీనితో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని అన్నాడు. రామారావు తెలిపిన వివరాల మేరకు నవ తెలంగాణ చుంచుపల్లి ఆసుపత్రిని సందర్శించగా వైద్యురాలు యమున విధుల్లో లేరు ఈ విషయమై అక్కడి ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సును అడగగా వారు సరైన సమాధానం చెప్పలేకపోయారు. రోగుల అవస్థలపై డాక్టర్ యమునను.చరవాణి యందు ప్రశ్నించగా లీవులో ఉన్నందునే తాను విధులకు హాజరు కాలేదని వ్యక్తిగత కారాణాలచేత ఈ రోజు విధులకు సెలవు పెట్టానని ఇందుకు సంబంధించి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య గారికి ముందస్తుగా సమాచారం కూడా ఇచ్చినట్లు యమున తెలిపారు.

నాగ జ్యోతి కే మా ఓటు

ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేసిన గుర్రంపేట ప్రజలు

నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గంలో గల వెంకటాపూర్ మండలంలోని గుర్రంపేట గ్రామ ప్రజలు ములుగు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తమ గ్రామం నుంచి పూర్తి ఓట్లు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.శనివారం వారు గ్రామపంచాయతీ ఆవరణలో తమ ఓట్లన్నీ నాగజ్యోతికినని ఒక ప్రతిజ్ఞ కూడా చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దనసరి అనసూయకు దీటుగా ఆదివాసి ముద్దుబిడ్డ అయిన నాగజ్యోతి గెలుపు ఖాయమని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగాజ్యోతి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి ప్రతిపక్ష పార్టీ నుంచి ఎమ్మెల్యే ఉన్నప్పటికీ అభివద్ధిలో వెనుక పడకుండా అన్ని విధాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ములుగు నియోజకవర్గాన్ని ముందుకు నడిపించాలని తనని గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలు ఊహించని రీతిలో అభివద్ధి పథంలో నియోజకవర్గం ముందుంటుందని ఆమె తెలిపారు కెసిఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు అభ్యర్థులను గెలిపిస్తాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మార్క శ్వేత రవీందర్,గ్రామశాక శ్రీనివాస్, జిల్లా నాయకులు మల్క రమేష్,ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య,గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తాడ్వాయి లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ-తాడ్వాయి



మండల కేంద్రంలోని తాడ్వాయిలో పారిశుద్ధ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్ లు దగ్గర ఉండి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. వాతావరణ మార్పులు, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం క్షీణించి, దోమలు విజంభించి సీజనల్ వ్యాధులు విజంభించే ప్రమాదాన్ని దష్టిలో పెట్టుకొని, ముందస్తు చర్యల్లో భాగంగా మురుగు నీటి కాలువలను మరియు ప్రధాన వీధులను శుభ్ర పరిచారు. గ్రామంలో కాలువలు శుభ్రపరిచిన అనంతరం కాలువలలో మరియు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికడుతున్నారు. అనంతరం ప్రధాన వీధులలో ఆంటీలార్వా ద్రావణాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్ లు మాట్లాడుతూ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త మరియు పొడి చెత్త డస్ట్ బిన్ లను వాడి, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్ల పెల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా ముద్దు బిడ్డ ఆకలిమంటల కలం, పలుకుబడుల బాషా కోవిధుడు తెలంగాణా తొలి,మలి దశ ఉద్యమ దిక్సుచి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. కాళోజీ నారాయణ రావు గొప్ప రచయిత, విమర్శకుడు, విద్యావేత్త, తాత్వికుడు, మార్గనిర్దేసి, స్వభాషాభిమాని, స్వాతంత్ర్య, తెలంగాణా స్వరాష్ట్ర స్వాప్నికుడు అని కొనియాడారు గొప్పవారి జీవితాల ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బాలు,ఏ.ఎన్. ఎం. ఆదిలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

కాళోజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-వెంకటాపురం

కాళోజి జయంతి , తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ప్రజాకవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానినికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు మరియు మహాత్మా చైతన్య వేదిక అధ్యక్షులు చిడెం రవి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం జీవితాంతం పరితపించిన వ్యక్తి కాలన్న అని తెలిపారు.తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కాళోజి నిలిచారని వివరించారు..కాళోజి జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం అన్నారు . ఈ కార్యక్రమంలో బట్ట రాజేష్, వికాస్,ఏడుకొండలు, శివా రెడ్డి , వినోద్ , గంగాభవాని, మోహన్ సాయి, నాని తదితరులు పాల్గొన్నారు.

దుంపలగూడెంలో పోషణ మాసోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లి గూడెం గ్రామంలో ఐసిడిఎస్ అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ దీప ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బాలింతలకు కిశోర బాలికలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారము పరిశుభ్రత తల్లిపాలు ప్రాధాన్యత తదితరాంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి సరిత వి సుగుణ టి శ్వేత బి అరుణ దీప్తి డి శిరీష తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చల్లా నారాయణరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ వాస్తవ్యులు బాల్నే రాజిరెడ్డి . ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా శనివారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణరెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగామహాదేవపూర్ గ్రామానికి చెందిన చింతకుంట నాగమణి కుమారుడురోహిత్ న్యూరియాకు సంబంధించిన వ్యాధితో ఆసుపత్రిలో హైదరాబాదులో చికిత్స పొందుతున్న వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పోస్టాఫీస్ నందు జాయింట్ పార్సెల్ ప్రొడక్ట్ సేవలు: పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అజారుద్దీన్ సయ్యద్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పోస్ట్ ఆఫీస్ నందు నూతనంగా డాక్ నిర్యాత్ కేంద్ర, పార్సెల్ ప్యాకింగ్ యూనిట్ మరియు రైల్వే శాఖతో జాయింట్ పార్సెల్ ప్రోడక్ట్ వంటి సేవలు అందుబాటులో .ఉన్నాయని మంథని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ అజారుద్దీన్ సయ్యద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డాక్ నిర్యాత్ కేంద్ర :

డాక్ నిర్యాత్ కేంద్ర లో భాగంగా పోస్ట్ ఆఫీస్ కస్టమ్స్ డిపార్ట్మెంట్ తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా విదేశాలకు పార్సెల్ లు చేసే వాళ్లకి ఈ పథకంలో భాగంగా వేగంగా కస్టమ్స్ నుండి క్లియరెన్స్ లభిస్తుంది. దీని ద్వారా అన్ని దేశాలకు తక్కువ ఖర్చుతో పార్శిల్లు పంపడానికి అవకాశం కలదు. అతి తక్కువ రోజుల్లో వేగంగా ఈ పార్సల్ లు చేరుకుంటాయి. ఈ సర్వీస్ లో నమోదు చేసుకున్న వారికి పోస్టల్ సిబ్బంది వారి ఇంటి వద్దకే వచ్చి సేవలు అందిస్తారు.

పార్సల్ ప్యాకింగ్ యూనిట్ :

పార్సల్ ప్యాకింగ్ యూనిట్ లో భాగంగా పోస్ట్ ఆఫీస్ లో పార్సల్ లను ప్యాకింగ్ చేయబడును మరియు ఈ సేవల ద్వారా పోస్ట్ ఆఫీస్ లో ఇంటి వద్దకే వచ్చి పిక్ అప్ సర్వీస్ చేసుకునే సౌలభ్యం కలదు. దీని ద్వారా వేల్యూ మెట్రిక్ పద్ధతి లో పార్సల్ యొక్క బరువును కొలిచి అతి తక్కువ ఖర్చుతో దేశ విదేశాలకు పంపే సదుపాయం కలదు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

జాయింట్ పార్సల్ ప్రోడక్ట్ :

జాయింట్ పార్సల్ ప్రోడక్ట్ లో భాగంగా పోస్ట్ ఆఫీస్ ఇండియన్ రైల్వేస్ తో ఒప్పందం కుదుర్చుకుంది దాని పేరు రైల్ పోస్ట్ గతి శక్తి ఎక్స్‌ప్రెస్ కార్గో సర్వీసెస్ గ పిలువబడుతుంది. దీనిలో భాగంగా 35 కిలోల కంటే ఎక్కువ ఉన్న పార్సెల్ లను రైల్వే వారి సహకారంతో పోస్ట్ ఆఫీస్ వారు ఇంటి దగ్గరే పిక్ అప్ మరియు ఇంటి వద్దకే డెలివరీ సదుపాయం కలదు అతి తక్కువ ఖర్చుతో ఈ సౌకర్యం కల్పించబడింది. దీనిలో ఇన్సూరెన్సు సదుపాయం కూడా కలదు. మీ పార్శిల్ కి భద్రత లభిస్తుంది. పైన తెలిపిన వాటిని మీ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించి సేవలు పొందగలరు అని మంథని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ అజారుద్దీన్ సయ్యద్ ఒక ప్రకటనలో తెలిపారు.

భిక్షాటనతో నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని విద్యా శాఖ సమగ్ర శిక్షాలో ఒప్పంద ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలో భాగంగా ఆరో రోజు శనివారం వినూత్న రీతిలో బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి కుమార్ పాడియా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మమ్మల్ని రెగ్యులర్ చేయకపోతే భవిష్యత్తులో మా పరిస్థితి యిదే అని, కాబట్టి మాపై దయ ఉంచి వెంటనే మా అందర్నీ రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ జీసిడివో రమాదేవి 1000 రూపాయలు విరాళం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, టిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ సర్వర్ పాషా పాల్గొని మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే 10 లక్షల జీవిత భీమా, 5 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తగు అర్హతలతో వ్రాత పరీక్షల ద్వారా నియామకమై గత 15 సంవత్సరాల నుండి విద్యాశాఖకు వెన్నెముక లాగా పని చేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు అజ్మీరా భరత్ అరుణ్ నాయక్, చిరంజీవి, బిక్షపతి, వెంకటేశ్వర్లు, జీవనప్రియ, తిరుమల, స్వప్న మరియు ఏపీఓ, సిస్టం అనలిస్టు, టెక్నికల్ పర్సన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, కేజీబీవీ ఉద్యోగులు, పిటిఐలు, మెసెంజర్లు, తదితరులు పాల్గొన్నారు.

చట్టం పరిధికి లోబడి విధులు నిర్వర్తిస్తాం: సీఐ శంకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

చట్టం పరిధికి లోబడి పోలీసులుగా తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తామని, చట్టం ఎవరికి చుట్టం కాదని, ఎవరిమీద ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేయమని పసర పోలీస్ స్టేషన్ సీఐ శంకర్ అన్నారు. శనివారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్లో సీఐ శంకర్ మీడియాతో మాట్లాడారు.చల్వాయి గ్రామం లో 4 ఎకరాల వక్ఫ్ బోర్డు భూమి కి సంబంధించిన వివాదంలో అదే గ్రామానికి చెందిన ఎండి. రఫీ, ఫారెస్ట్ బీట్ అధికారి అయిన టీ.దీపలాల్ పై వివస్ప దభూమి విషయంలో అసభ్యకరంగా మాట్లాడి, బెదిరింపులకు పాల్పడినాడు అని అతని ఫిర్యాదు మేరకు పస్రా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయటము జరిగిందన్నారు. ఆ కేసు మీద విచారణ కొనసాగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా వివాదానికి సంబంధించిన భూమి యొక్క యాజమాన్య హక్కు వివరాల కొరకు మరియు అట్టి వివస్పదభూమి సర్వే నిర్వహించమని మండల తహసిల్దార్ నీ కోరుతూ కోరుతూ కేసు వివరాలు పంపనైనదన్నారు. ఇట్టి విషయంలో కేవలం బాధితుడి ఫిర్యాదు మేరకు మాత్రమే కేసు నమోదు చేయడం జరిగింది కానీ ఉద్దేశపూర్వకంగా చేసిన కేసు కాదు. గతంలో పస్రా మండలంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అనేక ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసాము. ఏదైనా పట్టదగిన నేరంకు సంబంధించిన పిర్యాదు/సమాచారం వచ్చినప్పుడు జాప్యం లేకుండా కేసు నమోదు చేయడం అనేది పోలీసుల యొక్క ప్రాథమిక బాధ్యత దానిలో భాగంగానే చల్వాయి గ్రామానికి చెందిన ఎండి రఫీ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగింది తప్ప దీనిలో పోలీసు వారికి ఎటువంటి దురుద్దేశం లేదు. చట్టం ముందు అందరూ సమానమే. ఇట్టి కేసు విషయంపై కేసు జరిగిన మరుసటిరోజే ఫారెస్ట్ సంబంధిత అధికారులు పస్రా సిఐ ని సంప్రదించగా కేసు ప్రాథమిక విచారణ దశలో ఉంది కావున పూర్తి విచారణ జరిపి తదనంతరం తగు వివరాలు తెలియ పరుస్తామని చెప్పినప్పటికీ ఫారెస్ట్ ఉద్యోగుల సంఘం వారు వ్యవహరించిన తీరు ఆక్షేపనీయం. కావున విచారణకు అందరూ సహకరించాలని కోరుచున్నాము. అలాగే భూమి యాజమాన్యంపై వివాదం ఏర్పడితే, రెండు పార్టీలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా రెవెన్యూ లేదా న్యాయ అధికారులను సంప్రదించి పరిష్కారం కోసం అభ్యర్థించాలి. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని సరైన ప్రక్రియను పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

బీఎస్పీ తాడ్వాయి మండల ఉపాధ్యక్షులుగా మర్క ప్రణయ్ గౌడ్ నియామకం

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన మర్క ప్రణయ్ గౌడ్ ను బీఎస్పీ ములుగు జిల్లా ఇంచార్జి పసులాది ముఖేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మండల అధ్యక్షులు నద్దునూరి రాజా బాబు మండల ఉపాధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. మర్క ప్రణయ్ గౌడ్ మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో బీసీలకు ఎక్కడ ప్రాధాన్యత లేదని కేవలం బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేది బహుజన సమాజ్ పార్టీ అని జనాభా దామాషా ప్రకారం 60 నుంచి 70 సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అని విశ్వసించి, ప్రవీణ్ సార్ ద్వారానే బీసీలకు రాజ్యాంగబద్ధంగా హక్కులు ఇవ్వబడతాయని బీఎస్పీలో చేరడం జరిగింది అని చెప్పారు. నా నియమకానికి సహకరించిన బీఎస్పీ ములుగు జిల్లా నాయకులకు, తాడ్వాయి మండల అధ్యక్షుల వారికి హదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఎన్ని ఆటంకాలు వచ్చినా నీలి జెండా విడువనని ప్రవీణ్ సార్ బాటలో ప్రయనిస్తనని మాట ఇస్తున్నాను అని మార్క ప్రణయ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి గజ్జల నవీన్, కార్యదర్శి జీడి గోపీచంద్, కాటపుర్ ఆటో యూనియన్ అధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, కల్ల మహేష్మంకిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు

సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-ములుగు

సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కొన్ని రోజులుగా సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులు రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకూ మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్లతో ఆందోళనలు నిర్వహిస్తున్న సర్కారు నుంచి స్పందన రాకపోవడం చాలా విచారకరమని అన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష పరిధిలో మొత్తం 27,168 పోస్టులు ఉండగా, దాంట్లో 25,728 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని మిగిలిన ఉద్యోగులు 1,890 మంది ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్నారని వీరంతా రాష్ట్ర స్థాయి నుంచి స్థానిక స్కూల్ స్థాయి వరకూ పని చేస్తున్నారని విద్యాభివద్ధిలో కీలకంగా పనిచేస్తున్నారన్నారు. స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ నుంచి డీఈఓ, ఎంఈఓ ఆఫీసులో సర్కారుకు టీచర్లకు, అధికారులకు అనుసంధాన కర్త లుగా రాష్ట్రంలో విద్యా ప్రగతికి వారు కూడా దోహదపడుతున్నారని అలాంటి ఉద్యోగులు దాదాపు సమగ్ర శిక్ష పరిధిలో వివిధ హెూదాలో 15 ఏండ్ల నుంచి ప్రాజెక్టులో పనిచేస్తున్నా..వీరికి జీతం రూ.11 వేల నుంచి రూ.25 వేల వరకూ ఉండగా, అత్యధిక మందికి రూ.19,500 వరకూ ఉందని,ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ,దాదాపు 15 ఏండ్ల నుంచి సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్నా ఎలాంటి బెనిఫిట్స్ లేవన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించి.. ఇప్పటికే సుమారు 6వేల మందిని చేసింది, అని కేంద్ర ప్రాజెక్టు అయిన సెర్ప్ (వెలుగు) లో పనిచేస్తున్న సిబ్బందిని ఏ విదంగా అయితే రెగ్యులరైజ్ చేసిందో ఆ విధంగా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ లో పనిచేసే ఉద్యోగులను కూడా రెగ్యులరైజ్ చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

11 వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోనిసూరారం నుండి తలారి సమ్మయ్య ఆధ్వర్యంలోశనివారం 11 వ రోజుకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి మహాదేవపూర్ మండలంలో రెవెన్యూ డివిజన్ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సూరారం గ్రామపంచాయతీ ప్రజలు తలారి సమ్మయ్య సడవని తిరుపతి దుర్గయ్య బిక్షపతి తదితరులు రిలే లో పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును వేధిస్తోంది

టిడిపి జిల్లా నాయకులు ఆర్ పి గణేష్

నవతెలంగాణ-గణపురం

వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను వేధింపులకు గురిచేస్తుందని టిడిపి జిల్లా నాయకులు ఆర్ పి గణేష్ రాజ్ పురోహిత్ అన్నారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నిజంగా తప్పు చేస్తే, అవినీతికి పాల్పడితే, న్యాయస్థానంలో రుజువు రుజువు చేయాలన్నారు చట్టానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందే అన్నారు. సీబీఐ, ఈ డి కేసులు ఎదుర్కొంటూ, పెద్దఎత్తున అవినీతికి పాల్పడిన జగన్ చంద్రబాబు విమర్శించడం సరికాదన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ సభ్యుల చేయూత

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ అన్నారం గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల వరలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతు మహాదేవపూర్ హాస్పిటల్ కు రావడం జరిగింది చికిత్స నిమిత్తం డాక్టర్ భూపాల్ పల్లి 100పడకల ఆస్పటల్ కు రిఫర్ చేయడం తో వారు భూపాల్ పల్లి పోవడానికి హాస్పటల్లోని అంబులెన్స్ వారిని సంప్రదించగా వారు డిజిల్ కి వెయ్యి రూపాయలు అవుతాయని అన్నారు దానితో వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో తన భర్త తిరుపతి మరియు వారి ఇద్దరు పిల్లలు తో హాస్పటల్ నుండి బయటకు వచ్చి ఆస్పటల్ ముందు ఉన్న షట్టర్ల ముందు కూర్చొని ఏడుస్తూ ఉండడంతో వారిని గమనించిన జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు విషయం తెలుసుకొని చైర్మన్ అయిలి మారుతి గారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వారి బాధ అర్థం చేసుకొని వెంటనే వారి దగ్గరికి వచ్చి అంబులెన్స్ కు వెయ్యి రూపాయలు ఇచ్చి అలాగే వారికి 2000వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారికి వారి పిల్లలకు అన్నం పెట్టి భూపాలపల్లి వంద పడకల హాస్పటల్ కు పంపించడం జరిగింది.

పౌష్టికాహార లోపంతో పిల్లల్లో ఆరోగ్య సమస్యలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



పౌష్టికాహార లోపంతో పిల్లల్లో ఆరోగ్య సమస్యలు .ఏర్పడతాయి మండలంలోని అంబటిపల్లి మేడిగడ్డ కేంద్రంలోశనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించామని అన్నారు ఇందులో భాగంగా పోషకాహార లోపంతో పిల్లలు రక్తహీనత బరువు తగ్గడం లాంటి అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటి బారిన పడకుండా తల్లిపాల తోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు ప్రాథమిక పాఠశాల కార్యక్రమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు డి విజయ శ్రీకళ విజయలక్ష్మి కిశోర బాలికలు తల్లులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి

ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కాటారం

కాటారం జాతీయ ప్రధాన రహదారిపై ఇసుక లారీలు వెళ్లడం వలన బీటలు వారి ప్రమాదకరంగా మారిందని ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ రహదారి ఇసుక లారీలు పోవడం వలన ఇరువైపుల మధ్యలో రోడ్డు ఎక్కడికక్కడే పగిలిపోయిందని అన్నారు. రోడ్డు పగిలిపోవడం వలన నిత్యం ప్రమాదాలు జరిగి వ్యక్తులు మరణించిన ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లైనా లేదని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఇసుక లారీలు దందాన అరికట్ట లేకపోవడం వలన వందలాది లారీలు జాతీయ రహదారిపై పోవడం వలన రోడ్డు పాడవుతుందని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకర విషయం అని అన్నారు. వెంటనే నాయకులు స్పందించి చర్యలు చేపట్టే విధంగా చూడాలని కోరారు. ఇసుక దందా జోరుగా జరుగుతుందని తక్షణమే క్వారీ లైసెన్స్ రద్దుచేసి లారీలను అరికట్టాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని రాజబాబు, జాడి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

బీఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బుద్దారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివద్ధి ఏమిటో చూపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ అశోక్ సవాల్ విసిరారు శనివారం బుద్దారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమయం స్థలం ఎక్కడైనా సరే మీరు చేసిన అభివద్ధి పైన చర్చకు మేము సిద్ధం అంటూ బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. దైవదర్శనానికి వెళ్లిన బుద్ధారం గ్రామస్తుల కొందరిని బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కాంగ్రెస్ నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో బుద్ధారం గ్రామాన్ని ఎంత మేరకు అభివద్ధి చేశారో ఎన్ని నిధులు సమకూర్చారు బుద్ధారం గ్రామ అభివద్ధి పైన చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బుద్ధారం సర్పంచ్ ఆగమ రావు కాంగ్రెస్ నాయకులు నారాయణ ఊరడి మురళి మాల భద్రయ్య కొవ్వూరి కిరణ్ బిక్షపతి సాగర్ మాల రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లో శనివారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ,శ్రీ కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతభాష గొప్పతనాన్ని కవితలు, పద్యాలు ,పాటలు పాడుతూ తేనెలొలుకు తెలుగు తీయదనాన్ని తెలియజేశారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా చైతన్య కవి శ్రీ కాళోజి నారాయణరావు గారి జయంతిని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని కాళోజి తన గళాన్ని కలం ద్వారా ఎలుగెత్తిన వెలుగు అని కవిత్వాన్ని ఖడ్గం గా మార్చి నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చూపించిన మహనీయుడు ప్రజాస్వామ్యం అంటే అమ్మ ఒడి అని ఆర్ధత లేని తడి అని కాపాడవలసిన బాధ్యత మనందరిది అని తెలియజేసిన కాళోజి ఆదర్శాలను ,సిద్ధాంతాలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి , సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్ తెలుగు భాష ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు చెన్న గౌతమి , జి.కుమారస్వామి, జి. శ్రీలత తదితర ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిని నియమించాలి

నవతెలంగాణ-వెంకటాపురం

ఆదివాసీ చట్టాల అమలుకై ఏజన్సీకి ప్రత్యేక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ఆదివాసీ సీనియర్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి దొర డిమాండ్ చేశారు.శనివారం మండలం లోని దానవాయిపేట గ్రామంలో అట్టం నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసి సీనియర్ రాష్ట్ర నాయకులు పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ.ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో 1/70 పిసా చట్టాలను అమలు కొరకు ఒక ప్రత్యేక సీనియర్ ఐఏఎస్ ల తో కమిటీని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఆదివాసీల పట్టా భూములలో ఆదివాసీలే కూలీలుగా మారుతున్నార న్నారు. దానవాయిపేట ఆదివాసీల అసైన్మెంట్ పట్టా భూములను వెంటనే సర్వే చేసి ఆదివాసులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నరసింహారావు,నాగరాజు,ఇర్ప రాము,కోరం నరసింహులు,ఇర్ప బుల్లి,అట్టం సత్తెమ్మ, మడప నారాయణ,ఇర్పా సమ్మక్క,యాలం చిన్నక్క,కోరం నరేష్,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజా స్వామికం

టిడిపి భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ మొక్కిరాల జనార్దన్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రజాస్వామికమని టిడిపి భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ మొక్కి రాల జనార్దన్ రావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు అధికారం పోగాలం వచ్చిన జగన్మోహన్ రెడ్డి తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన వికతత్వాన్ని పైశాచికత్వాన్ని చంద్రబాబునాయుడు అరెస్టు చేయడం ద్వారా నిరూపించుకున్నారన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రజాసేవకు అంకితమై తెరిచిన పుస్తకం లాంటి నారా చంద్రబాబు నాయుడు కి అవినీతి మరక అంటించాలనే జగన్మోహన్ రెడ్డి వికత కోరిక ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరదని అన్నారు. ఆ ప్రయత్నం దింపుడు కళ్ళం లాంటి ఆశేనని దీనిని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు అంగీకరించారని తేల్చారు రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి మాచర్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జడ్పీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవ్ పూర్ మండలం మద్దుల పల్లి గ్రామంలో బాల్నే రాజిరెడ్డి .రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించగా శనివారం మంథని నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈయన వెంట రాష్ట్ర యువనాయకులు జక్కు రాకేష్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, పి ఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, బి ఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, మండల అధ్యక్షులు ఒడెటి స్వప్న, సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ- కాటారం

కాటారం గ్రామానికి చెందిన బొడ్డు బాపు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలు అవ్వగా బాపు నివాసానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు.. నారాయణరెడ్డి వెంట మాజీ జెడ్పిటిసి దుర్గం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | సెప్టెంబర్ 10, 2023 | www.navatelangana.com

కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రామతీర్థం గ్రామంలో ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలను గత నాలుగు రోజులుగా నిర్వహించగా శనివారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని కష్ణుడి ఊరేగింపులో పాల్గొని పల్లకిని మోశారు. నర్సంపేట నియోజకవర్గం ప్రజలను, రైతులను, ప్రతి ఒక్కరిని సుఖ సంతోషాలతో చూడాలని కష్ణుని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, క్లస్టర్ ఇన్చార్జులు శ్రీనివాస్ గుప్తా, ప్రతాప్ సింగ్, స్థానిక ఎంపీటీసీ బోళ్ళ శ్రీలత రమేష్, గ్రామ సర్పంచ్ కలకోటి కిరణ్, ఉప సర్పంచ్ చాంద్ పాషా, మాజీ సర్పంచ్ సునీత గోపి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు చందర్, ఇతర భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని వేపచెట్టు తండా గ్రామ పంచాయతీలో గహలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తూ భూక్య రచిత నూతన గహ నిర్మాణానికి భూమి పూజ ఓడిసిఎంఎస్ రామస్వామి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో అర్హులైన ప్రజలందరికీ గహలక్ష్మి పథకంలో నూతనంగా ఇండ్లను మం జూరు చేస్తామన్నారు. అనంతరం గ్రామపంచాయతీకి మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య పద్మావతి వెంకన్న, ఉప సర్పంచ్ మూడు దేవేందర్, బుచ్చ నాయక్, కేత్యా నాయక్, బిక్షపతి నాయక్, రెడ్డి నాయక్, వార్డు సభ్యులు అనిత రాజు, సునీత రవి, రమేష్, ధరావత్ శ్రీను, లక్ష్మణ్, భూక్య కష్ణ, బానోతు వెంకన్న పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఆర్థికంగా బలోపేతం కావాలి

నవతెలంగాణ-గీసుగొండ

మహిళలు తమస్వశక్తితో ఆర్థికంగా బలోపేతం కావాలంటే కుటీర పరిశ్రమలతోనే సాధ్యం అవుతుందని మరియపురం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి అన్నారు. జాతీయ ఆదర్శ గ్రామం మరియపురం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి తన ఆధ్వర్యంలో సహక సంఘాల మహిళలను చిన్న తరహా పరిశ్రమల పై అవగాహన కోసం హైదరాబాద్ రాజేంద్రనగర్ లో గల గ్రామీణ పారిశ్రామిక కేంద్రంకు తీసుకు పోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివద్ధికి ఎల్లపుడూ తోడు వుంటానని అన్నారు,వారు పరిశీలించిన పరిశ్రమలో ఏదైనా వారికి నచ్చిన ఏ కుటీర పరిశ్రమకైన ప్రభుత్వ రాయితీ తో పాటు తన స్వంత కొంత ఆర్థికంగా అహాయపడుతానని అన్నారు,దాదాపు 10 రకాల కుటీర పరిశ్రమలను పరిశీలించి చివరిగా వారు ఇస్తారు తయారీని ఎంచుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 123 కేసులు పరిష్కారం

నవతెలంగాణ-శాయంపేట

పరకాల జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో జరిగిన నేషనల్ లోక్ అదాలత్ లో శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని 123 కేసులు రాజీపడడం ద్వారా కేసుల పరిష్కారం జరిగినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. మండల పరిధిలోని 24 గ్రామాలలో నేరాలు వివిధ విభాగాలు, కొట్టుకున్న కేసులు, భూమికి సంబంధించిన కేసులు, యాక్సిడెంట్ కేసులు, ఈ - పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మొత్తంగా 123 కేసులు లోక్ అదాలత్ లో రాజీ పడినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

కాంగ్రెస్ టికెట్ మాదిగలకే కేటాయించాలని భట్టికి వినతి



నవతెలంగాణ-పర్వతగిరి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ మాదిగలకే కేటాయించాలని సీఎల్పీ నాయకుడు మల్లు భట్టివిక్ర మార్కను శనివారం హైదరా బాద్ లో గాంధీ భవన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జ న్ను నరసయ్య,ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లం దాస్ కుమార్, ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్ ఈరెల్లి శ్రీనివాస్, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘ ం నుండి గడ్డం కిష్టయ్య, భర్తపురం భాస్కర్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం : డివైఎఫ్ఐ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గోవిందపురం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో గండ్ర దంపతులు విఫలం చెందారని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ విమర్శించారు. శనివారం గోవిందాపూర్ గ్రామంలో ఆయన సందర్శించి గ్రామస్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీటిసి ఎన్నికలలో పోటీ చేసిన గండ్ర జ్యోతి అనేక హామీలు ఇచ్చారని, నేటికీ హామీలు నెరవేర్చలేదని గుర్తు చేశారు.ఇప్పటికైనా గండ్ర దంపతులు స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు దుర్మార్గం



నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కాం పేరు మీద అక్రమంగా అరెస్టు దుర్మార్గమని తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలో నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారిపై చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో నాలుగు లక్షలకోట్ల ప్రజాధనాన్ని దిగమింగిన ఘనుడు జగన్‌రెడ్డి.గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అవినీతి, అరాచకం, అవకాశవాదం, శవరాజకీయాలు, కుట్రలు, కుతం త్రాలు తప్ప ఎటువంటి ప్రజా సిద్ధాంతం లేకుండా అబద్దాలతో పార్టీని స్థాపించిన జగన్‌రెడ్డి. శవ రాజకీయాలతో రాజ్యం ఏలుతున్నారని, తన దోపిడీ లక్షణాన్ని ఎదుటివారికి అంటగట్టడం అతని నైజమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అల్లాడి వెంకటనారాయణ, జన్ను అనిల్, జన్ను సునీల్, హంస వెంకటయ్య, ఎదురబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని తిమ్మరాయనిపాడు గ్రామని చెందిన మాజీ జెడ్పీటీసి ఎటుకురి బాలజోజి సోదరుడు ఏటుకురి అర్లయ్య అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, మతుని పార్ధీవ దేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. మతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దేన రమేష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జయరాజ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, జారిరీస్, పాపారావు, బుర్రి మోహన్,దాసరి కిషోర్, రషీద్, నిజాం, మంద విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పంట నష్టపరిహారం చెక్కులు బాధితులకు రాలేదని వ్యవసాయ అధికారిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై బొంగు మాధవ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఖానాపరం మండల కేంద్రంలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న తుప్పరి సంధ్య పంట నష్టపరిహార చెక్కులు పంపిణీ క్రమంలో ఖానాపురం గ్రామానికి చెందిన వేములపల్లి వెంకటపసాదరావు తనకు పంట నష్టపరిహారపు చెక్కులు రాలేదని వ్యవసాయ అధికారిని నిలదీస్తూ దురుసుగా ప్రవర్తించి కులం పేరుతో దూషించినట్లు వ్యవసాయ అధికారిని సంధ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన ఎస్సై వెంకటప్రసాదరావుపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

బీసీ జనాభా కనుగుణంగా సీట్లు కేటాయించాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఉమ్మడి జిల్లాలో రాబోయే ఎన్నికలలో బీసీల జనాభాకు అనుగు ణంగా సీట్లు కేటాయించాలని తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బర్కం రామ్ మోహన్ డిమాండ్ చేశారు. శనివారం కాశిబుగ్గలో తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బేతి రాజు అధ్యక్షుడు జరిగిన సమావేశానికి హాజరైన రామ్మోహన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు బీసీ వర్గాల అభివృద్ధి కోసం ఏఒక్క ప్రభుత్వం కృషి చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలలో ఎస్సీ, ఎస్టీలకు ఐదు పోగా మిగిలిన ఏడు స్థానాలలో బీసీలకు ఐదు లేదా ఆరు స్థానాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పైడిపాల వెంకటేశ్వర్లు, దొడ్డిపాటి శేఖర్, గోగికార్ క్రాంతి కుమార్, గుంటి మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యకు పరిష్కారం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మట్టెవాడ

హనుమకొండలో ఉన్న డిటిఓ కార్యాలయానికి వెళ్లి పెన్షన్ తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్న పదవి విరమణ చెందినా ఉద్యోగులకు ఊరట కలిగించే విషయాన్ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పెన్షనర్లకు తెలియజేశారు. వరంగల్ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 41వ డివిజన్ శంభునిపేటలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగిన తరువాత డిటివో కార్యాలయం హన్మకొండలో ఉండగా ఆ కార్యాలయాన్ని వరంగల్ కు మార్చి నియోజకవర్గ పెన్షనర్స్ కు సౌకర్యంగా ఉండేలా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గత కొద్ది నెలలుగా మంత్రి హరీష్ తో సంప్రదింపులు జరపడం జరిగిందని అన్నారు. పెన్షనర్స్ కావాల్సిన పక్కా భవనం ఏర్పాటు చేసుకుంటూ తాత్కాలికంగా భవనాన్ని కిరాయి తీసుకొని అందులో ఎస్టిఓ కార్యాలయం కార్యకలాపాలను ఆ భవనంలో జరిగే విదంగా చూస్తామని ఆ భవనానికి సంవత్సరానికి కావల్సిన కిరాయిని తానే వ్యక్తిగతంగా చెల్లిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది లోపు నూతన భవన నిర్మాణం పూర్తి చేసి వారికి అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షనర్స్ కోసం కట్టబోయే భవనంలో లైబ్రరీ, హాల్, లిఫ్ట్ తో పాటు అన్ని సౌకర్యాలతో జిల్లాలలో పెన్షనర్స్ కు ఎక్కడ లేని విధంగా భవనం ఏర్పాటు చేస్తామని మాట ఇస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపిన పెన్షనర్లు ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మస్వామి గౌడ్,పెన్షనర్స్ అధ్యక్షులు ఐలసాగరం రామనాథం,జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య,జన్ను జకరియా,పులి సారంగం, శోభన్,డివిజన్ అధ్యక్షులు ఈదుల రమేష్,కలకోట రమేష్,బజ్జూరి రవి,ఈదుల భిక్షపతి,పగిడిపల్లి పద్మ,ఎండి సలావుద్దిన్,చలమల్ల సత్యనారాయణ, వడ్లకొండ జగన్నాథం,కోట యాదగిరి,ఎండి అహ్మద్ ఖాన్,నియోజకవర్గ రిటైర్డ్ ఉద్యోగులు హాజరయ్యారు.

జీతాల కోసం ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది బిక్షాటనతో నిరసన



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర నేషనల్ హెల్త్ మిషన్లో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు శనివారం రోడ్ ఎక్కారు. జీతాలు లేకపోవడంతో మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్న తమ బాధలను ప్రజలకు ఏ కరువు పెట్టుకుంటూ సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కళ్ళు తెరివాలనీ వరంగల్ నగరంలో ప్రజల వద్ద చేయి చాచి భిక్షాటన చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచం మైదాన్ కూడలిలో శనివారం నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేసే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏఐటీయూసీ ఆధ్వర్యంలోభిక్షాటన చేసి వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వాహనదారులతో వివిధ దుకాణాల సముదాయాల్లో జీతాలు సక్రమంగా రాక ఉద్యోగ భద్రత లేక వారు పడుతున్న బాధలను ఏకరు పెట్టుకుంటూ ప్రజల వద్ద బిక్షాటన చేశారు. గత తొమ్మిది రోజులుగా వివిధ రకాలుగా నిరసన తెలుపుతూ సమ్మె బాట పట్టిన, ఎన్‌హెచ్‌ఎం అర్బన్ ప్రైమర్ హెల్త్ సెంటర్ల కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు బిక్షాటన నిర్వహించగా వారికి మద్దతును తెలియజేస్తూ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రం సాధనలో అత్యంత కీలకపాత్ర పోషించిన ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేనిపక్షంలో ఈనెల 12వ తేదీన డీహెచ్ కార్యాలయము ముందు మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఉద్యోగులపై సవితి తల్లి ప్రేమ సరికాదని అన్నారు కేసీఆర్ ఎన్నికల్లో చెప్పినట్టు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి దశబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగుని కూడా పెర్మనెంట్ చేయలేదని అన్నారు సుమారుగా 15,000 మంది ఉద్యోగులు గత 24 సంవత్సరాలు నుండి పని చేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు ఎన్హెచ్ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఏరియార్స్ చెల్లించాలని అన్నారు, ఇన్సూరెన్స్ 10 లక్షలు కల్పించాలని మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దామర కష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యాకూబ్, జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బోళ వసంత, కుంట శాంతి ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర నాయకులూ సరిత, జిల్లా నాయకు లు మార్క రాజేష్‌గౌడ్, బి.అనూష, ఉషప్రియా, సుమ, దిలీప్ కుమార్, ప్రేమ లతా, కుమార్ సరస్వతి, జ్యోతి, హారిక చైతన్య, అనిల్, విజేత అరుణ, లావణ్య ఓ.సందీప్ కుమార్, రమాదేవి, మానస , రాజేష్, కళ్యాణి, రమేష్, సరోజ, విజయ్ నాయక్, రాకేష్, సుజాత, రజిత బీ.జ్యోతి, సింధూజ, కళ్యాణి, సుష్మ, రాకేష్, బైరి అశోక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

నవతెలంగాణ-డెస్క్

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసర్ విజయ్ చందర్ రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, నాయకులు సత్యనారాయణ రావు, గురు ప్రసాద్ ,ఎర్రం రామన్న, జంగిలి రాజేందర్ రావు, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్యే అరూరి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన గొల్లపల్లి మహేందర్ కుమార్తె గొల్లపల్లి అశ్విత శ్రీ కి అగర్తల లోని నిట్ లో సీటు సాధించింది. ఈ నేపథ్యంలో కళాశాల ఫీజు చెల్లించేందుకు తగిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దష్టికి వచ్చిన వెంటనే స్పందించిన అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజు నిమిత్తం 32 వేల ఆర్థిక సహాయాన్ని విద్యార్థిని తండ్రికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

నెట్ బాల్ లో విద్యోదయ విద్యార్థుల ప్రతిభ

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను యాజమాన్యం అభినందన

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని విద్యోదయ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు నెట్ బాల్ క్రీడలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ చల్ల నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న హనుమకొండలోని జెఎన్ఎస్ గ్రౌండ్లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు వాహిని, సహస్ర, ఐశ్వర్య, జాహ్నవి, వాసవి, రాజేశ్వరి, అక్షయ నాయక్, శ్రీవల్లి, కోమాండ్ల ధరణి రెడ్డిలు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 9,10,11 తేదీలలో నిర్మల్ జిల్లా శాంతినగర్ లోని జేవిఎన్ఆర్ స్కూల్లో జరుగు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటి ఉన్నతలుగా ఎదగాలని ఆయన సూచించారు విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు శిక్షణలో తర్ఫీదు ఇచ్చిన పిఏటి అఖిల్ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్ల పారిజాతం, ఇన్చార్జి ప్రిన్సిపాల్ లు షరీఫ్, నందు, పిఈటి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మంగళారపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిన బోయిన ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీని వీడి శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంగళవారి పేట గ్రామానికి చెందిన నాగిన బోయిన అరుణకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా విడుదలైన రెండు లక్షల 50వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా వారికి అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ ఉపేందర్, మాజీ జెడ్పిటిసి బాలు నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అహ్మద్, యూత్ ఉపాధ్యక్షుడు రమేష్, యూత్ సభ్యులు కరుణాకర్, జాబీర్ మురళి మరియు తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ నేటి తరాలకు ఆదర్శం : టీపీటీఎఫ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ సమాజంలోని యువత కాలోజిని ఆద ర్శంగా తీసుకొని అన్యాయాలపై అక్రమాలపై నిలదీయా లని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యద ర్శి కడారి భోగేశ్వర్ పిలుపుని చ్చారు. కాశిబుగ్గలోని నరేం ద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రజాకవి కాళోజి జయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్‌జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగేశ్వర్ మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా సమాజానికి అంటూ అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆ రాధ్యదైవం అని సమాజాన్ని మేల్కొల్పిన కాళోజి నేటి తరాలకు ఆదర్శనీయమ న్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రతినిధులు అజయ్ బాబు, అశోక్, స్వామి, లక్ష్మీపతి, దినేష్, షౌకత్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో...



డెస్క్ : తెలంగాణ ఉద్యమస్ఫూర్తికర్త గొప్ప రచయిత కాళోజి జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని స్థానిక అమరధామంలో కాళోజి చిత్రపటానికి టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన గొప్ప రచయిత ఎందరోకో యువ రచయితలకు స్ఫూర్తి దాత కాళోజి నీ నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. వారి ఆశయ సాధనలో యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి ,నాయకులు సదానందం, రమేష్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-గీసుగొండ

కేసీఆర్‌పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్షఅని, మభ్య పెట్టే మాట లు కేసీఆర్‌కి రావని ముక్త కంఠంతో అన్నారు. వరంగల్ మహానగర పరిధి లోని 16వ డివిజన్ ధర్మారంలో ఎమ్మెల్యే చల్లా పర్యటించారు.పలు కాలనీల్లో తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో రూ.3.83 కోట్లతో నూతనంగా వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన 590 రైతులకు గాను 50 లక్షల రూపాయల విలువైన నష్టపరిహారం చెక్కులు అందచేశారు. ఆయన మాట్లాడుతూ ఇంతకు ముందు ప్రభుత్వాలు చేసిన అభివద్ధి శూన్యం అని ఎద్దేవచేశారు. తెలంగాణ అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు విషం కక్కుతున్నాయని అని ధ్వజమెత్తారు,కాంగ్రెస్ బిజెపి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను ఉద్దేశించి అన్నారు. కేసీఆర్ సహకారంతో నియోజక వర్గం అభివృద్ధిపథంలో ముందుకు దూసుకుపోతుంది సంతోషాన్ని వ్యక్తం చేశారు, అదే విధంగా 16 డివిజన్ అభివృద్ధిచూసి ఆశ్చర్యం అనిపిస్తుందని, కార్పొరేటర్ సుంకరి మనీషాశివ పడ్డ కష్టం డివిజన్ అభివృద్ధి లో కనిపిస్తుందని కొనియాడారు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, 24 గంటల ఉచిత విద్యుత్తు, కుల వత్తులకు ప్రోత్సాహం, సాగునీరు, సకాలంలో ఎరువులు అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం ముందంజలో వుందని అన్నారు,కాంగ్రెస్ ఇచ్చిన రూ.200 పింఛన్‌ను రూ.2 వేలకు పెంచింది కేసీఆర్ అని, కాంగ్రెస్ ఇప్పుడు రూ.4 వేలు ఇస్తామంటే ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకరి మనీషా శివకుమార్,ఆకులపల్లి మనోహర్,గద్దె బాబు,మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య,మండల రైతుబంధు కన్వీనర్ వీరాటి లింగారెడ్డి,సొసైటీ చైర్మన్లు దొంగల రమేష్,రడం శ్రీధర్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ కొమ్ముల కిషోర్,నాయకులు గంగుల రమేష్,శ్రీనివాస్ రెడ్డి,పోగుల సంజీవ,మాజీ ఎంపిటిసి పిట్టల రజిత రాజు,మాడిషెట్టి స్వరూప రాజయ్య,గాదె బాబు,నాసం మల్లేశం,బోల్లం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

భీమారం శ్రీమాతా ఫిల్లింగ్ స్టేషన్‌లో గోల్‌మాల్

హెచ్‌పీ బంకులో పెట్రోల్‌కు బదులు డీజిల్ ఫిల్లింగ్

మొరాయించిన రూ.13 లక్షల కొత్తకారు

లబోదిబోమంటున్న కారు ఓనరు

ఘటనా స్థలాన్ని పరిశీలించి కేయూ పోలీసులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 55వ డివిజన్ కేంద్రం భీమారం శ్రీమాతా హెచ్‌పీ ఫిల్లింగ్‌స్టేషన్‌లో శనివారం రాత్రి గోల్‌మాల్ చోటు చేసుకుంది. ఈ రోజే షోరూం నుంచి కొనుగోలు చేసిన నియాన్ హ్యూండాయ్ టీఆర్‌నెం.24ఎం 7496 నెంబరు గల రూ.13 లక్షల విలువైన కొత్తకారులో పెట్రోల్‌కు బదులుగా డీజిల్‌ఫిల్ చేయడంతో కారు ఓనరు లబోదిబోమంటూ గుండెలు బాదుకున్నాడు. షోరూం నుంచి తీసుకువచ్చిన కొత్తకారు ఫిల్లింగ్ పాయింట్ వద్ద 'పి' అని అక్షరం రాసి ఉన్నప్పటికి బంకులో పనిచేసే ఫిల్లర్ ఓనరు పొరపాటున డీజిల్ అని చెప్పడంతో చూసుకోకుండా పెట్రోల్‌కు బదులుగా డీజిల్ నింపడంతో కారు ఓనరు కొత్తకారు ఇప్పించాలని మొండికేశాడు. పెట్రోల్ బంకులో కూర్చొని తనకు కారుకుబదులుగా కొత్తకారు ఇప్పించే వరకు ఊరుకునేది లేదని ఆందోళనకు దిగాడు. అప్రమత్తమైన పెట్రోల్ బంకు ఓనరు కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్యకు జరిగిన విషయం చెప్పాడు. విషయం తెలుసుకున్న ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య పోలీసు సిబ్బందితో భీమారం శ్రీమాతా హెచ్‌పీ ఫిల్లింగ్ స్టేషన్‌కు చేరుకొని కారు ఓనర్‌కు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి బాధితుడు కారు ఓనరు రాజుకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య తెలిపారు. తప్పిదంఎవరిదైనా నిర్లక్ష్యంరూ.13 లక్షల విలువైన కారు దెబ్బతినడంతో రెండు వర్గాల బాధితులు ఆవేదనకు గురవుతున్నారు.

చంద్రబాబునాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం

టీడీపీ వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్ రావు



నవతెలంగాణ-వరంగల్

చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం టీడీపీ వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్‌రావు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్ట్‌కు నిరసనగా తెలుగు దేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ లో టీడీపీ నాయకులు జగన్ దిష్టి బొమ్మ తగులబెట్టి, నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ చంద్రబాబు గారి అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నా మని, పోలీసులు బందిపోట్ల లాగా మాజీ ముఖ్య మంత్రి అని చూడకుండా తన ప్రమేయం లేని సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ స్కాంలో అరెస్ట్ చేయ డం అప్రజాస్వామికం, పరిపాలన అధికారుల బాధ్యత ఉంటుంది కానీ ఆ స్కాం కు చంద్రబాబు కు ఏలాం టి సంబంధం లేదు. కక్ష పూరితంగా, కుట్ర పూరి తంగా చంద్రబాబును ఉదయాన్నే వచ్చి అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యాసాగర్ రావు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి పాల్పడ్డాడు జగన్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని సరిగా నిర్మించ కుండా చేసి ప్రజల వ్యతికతను కూడగట్టుకున్నారు జగన్, చంద్రబాబు సభలకు మరియు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వచ్చేస్తున్నా ప్రజలను చూసి బెంబేలెత్తి అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు అన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర పా ర్టీ కార్యనిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య, పార్ల మెంటు ఉపాధ్య క్షులు జిఎల్.శ్రీధర్, బార్ల యాకు బ్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నల్లకుంట రవి కుమార్ , చంద్రబాబు యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు చెన్నోజు రఘు బాబు, రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, తౌటం సంపత్ కుమార్, కంద్రాతి రాజు, రాము, నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఐబీ ప్రెస్‌టూర్‌కు వరంగల్ జర్నలిస్ట్ రోజనాల




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పీఐబీ ప్రాంతీయ కార్యాలయం తలపెట్టిన ప్రెస్‌టూర్‌కు వరంగల్ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రోజనాల శ్రీనివాస్ వెళ్లనున్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ)... ఎనిమిది మంది జర్నలిస్టులను ఈ టూర్ కు ఎంపిక చేసింది. ఇందులో భాగంగా జర్నలిస్టుల బృందం ముంబై,గోవాలో పర్యటించనుంది. సెప్టెంబర్ 10న ముంబైకి చేరుకోనున్న ఈ బృందం పీఐబీ కార్యాలయంతో పాటు మహారాష్ట్ర సచివాలయం, రాజ్‌భవన్, సెంట్రల్ రైల్వే, కొంకణ్ రైల్వే కార్యాలయాలతో పాటు ఆర్‌బీఐ, బీఎస్‌ఈ, ఎన్ఎస్‌ఈ కార్యాలయాలను సందర్శిస్తారు. అనంతరం గోవాకు చేరుకోనున్న ఈ బృందం స్వయంపూర్ణ గోవా మిషన్ పథకాల పరిశీలన, డిజిటల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కున్బీ చీరల తయారీ కేంద్రం, పనాజీ వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రాజెక్ట్, రోడ్ల విస్తరణ కార్యక్రమాలను పరిశీలిస్తారు. ఈ టూర్‌లో ఇద్దరు పీఐబీ అధికారులు ఉండగా సీనియర్ జర్నలిస్టులు ఎఫ్ఎం సలీమ్(హిందీ మిలాప్), సుధీర్ (నవతెలంగాణ), దేవెందర్ (సాక్షి), జి.వెంకటేశ్ (ఆంధ్రజ్యోతి), డాక్టర్ కె.వెంకటేశ్వర్లు (దిపయనిర్), సూర్యకిరణ్ (నమస్తేతెలం గాణ), ప్రవీణ్ కుమార్ (హిందుస్థాన్ టైమ్స్ తెలుగు)ఉన్నారు. సెప్టెంబర్ 17వ తేదీతో ప్రెస్ టూర్ ముగియనుంది. ఈ టూర్‌లో భాగంగా పలుసెమినార్లు ఉండనున్నాయి. ప్రెస్ టూర్‌కు వెళ్లనున్న రోజనాల శ్రీనివాస్‌కు చిన్న, మధ్య తర హా పత్రికల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అంతడుపుల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

మహిళా సాధికారాతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మహిళా సంఘాల వార్షిక మహా సభలో ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తోందని బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని ల్యాబర్తి, బోక్కల గూడెం, ఐనవోలు మండలం పంథిని గ్రామాల మహిళా సంఘాల వార్షిక మహాసభకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రిని కొనియాడారు. మహిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, పావలావడ్డీ రుణాలను సద్వినియోగం చెసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. బీఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వివోఏ ల గౌరవ వేతనాలను పెంచి మహిళల పట్ల తన అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నారని అన్నారు. అనంతరం మహిళ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను ఎమ్మెల్యే మహిళలకు అందజేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి, పి ఎస్ ఏ చైర్మన్ రాజేష్ కన్నా, సర్పంచ్ హస్తం రాజు, ఎంపీటీసీ తక్కలపల్లి ఉమాదేవి, పార్టీ మండల అధ్య క్షుడు తూళ్ల కుమారస్వామి, ప్రజా ప్రతినిధులు, మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-ఆత్మకూర్



బీసీలను రాజకీయంగా అణచివేయాలనే కుట్రతో అన్యాయం చేస్తే సహించేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అముదాలపెల్లి మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో సర్పంచ్ పర్వతగిరి రాజు తో కలిసి ఈ నెల 10వ తేదీన జరిగే బీసీ సింహ గర్జన సభ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అముదాల పెల్లి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో అత్యధిక భాగం 55శాతం ఉన్న బీసీలు రెడ్డి, వెలమ పాలనలో రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిపోయామని అన్నారు. పరకాల గడ్డ బీసీల అడ్డాగా మార్చడానికి బీసీలంతా ఏకమై ఐకమత్యంగా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.10 తేదీన సరూ ర్నగర్ గ్రౌండ్లో జరుగు బీసీ సింహ గర్జనకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరికిరాల వాసు, అలువాల రవి,మానగాని తిరుపతి, శానాబోయిన అరవింద్,నాగరాజు, గంగినేని సతీష్,వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'దళితబంధు' వర్తింప చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని గ్రామాలలో అర్హులైన నిరుపేదలందరికీ దళితబంధు, బీసీ కార్పొరేషన్ రుణాలు అందించి ఆదుకోవాలని సిపిఐ మండల నాయకులు బత్తిని సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు గుడిసెల ప్రాంతంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు పథకం ఇస్తామని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న దళిత బంధు, బీసీ కార్పొరేషన్ రుణాలు పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలందరికీ అందించి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని కోరారు. విద్యార్థి ఉద్యమ దళిత నాయకులకు మొదటి ప్రాధాన్యతవ్వాలని కోరారు. ఈ సమావే శంలో మారపల్లి క్రాంత్ కుమార్, భద్రయ్య, రమేష్, రాజు, సాంబయ్య కొమురయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

గుడిసె వాసుల శ్రమదానం

నవతెలంగాణ-శాయంపేట



పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట మూలమలుపు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ముందు జాతీయ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తరచు ప్రమాదాలబారిన పడుతున్నారు. దీన్ని గుర్తించిన సిపిఐ పార్టీ గుడిసెవాసులు శనివారం శ్రమదానం చేసి గుంతలను మట్టితో పూడ్చివేశారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. శ్రమదానం చేసిన గుడిసెవాసులు క్రాంతి కుమార్, భద్రయ్య, సాంబయ్య, రమేష్ లను వాహనదారులు అభినందించారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు లలితకు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు లలిత రాష్ట్రస్థాయి ఉత్తమ తెలుగు సబ్జెక్టు ఉపాధ్యాయురాలుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంశా పత్రాన్ని అందుకుంది. శనివారం లలితను పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సత్కరించారు. ఈ పాఠశాల నుండి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంసాపత్రం అందుకోవడం హర్షించదగ్గ విషయమని సుభాషిని దేవి తెలిపారు.

దోమల నివారణ, ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

నవతెలంగాణ-ఆత్మకూర్



పెరుగుతున్న దోమలతో ప్రజలు అనారోగ్యాల బారిన పడు తున్నారని నివారణ కోసం దోమల మందు పిచికారి చేస్తున్నామని సర్పంచ్ పర్వతగిరి రాజు అ న్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వాడవాడలా తిరుగుతూ దోమల నివారణ మందును పిచ్చికారి చేయించారు. గ్రామంలో పూర్తిగాదోమల నివారణ అయ్యేంతవరకు ప్రతిరోజు దోమల నివారణమందు పిచికారి చేయిస్తామని సర్పంచ్ పర్వతగిరి రాజు తెలిపారు. ప్రజలం దరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకోసం ఏమైనా చేస్తామనివారి సేవేనా జీవితం లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తానన్నా రు. సర్పంచ్ వెంట గ్రామ సిబ్బంది ఉన్నారు.

జీఎంఆర్ఎం ట్రస్ట్ సేవలతో యువత మద్దతు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే తనయుడు గండ్ర గౌతం రెడ్డి జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు సేవలు అందిస్తుండడంతో యువత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతు తెలియజేస్తున్నారని సర్పంచ్ బైరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోవిందాపూర్‌లో శనివారం యువకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడంతో జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఉచిత కోచింగ్ శిక్షణ తరగతులను నిర్వహించారని గుర్తు చేశారు.ఈ సమావేశంలో ఊదరి మహేష్, మోహన్‌రావు, ప్రశాంత్,అశోక్, రాజు, సదానందం, శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్ ఎమ్మెల్యే టికెట్ కోసం తీగల భరత్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్తిగా బీజేపీ నుంచి టికెట్ కోరుతూ హసన్‌పర్తికి చెందిన బీజేవైఎం సీనియర్ నాయకుడు తీగల భరత్‌కుమార్‌గౌడ్ రాష్ట్ర పార్టీ శ్రేణులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులను మర్యాదపూర్వకంగా కలిసి హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనకు పార్టీ టికెట్ కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి, బీజేపీ పార్టీ శ్రేణులు, గౌడ సంఘం నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

కన్నుల పండుగగా శివ కళ్యాణం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శనివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ వేదమంత్రోచ్చారణల మధ్య శివ పర్వతల కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించగా, భక్తులు భక్తి భావంతో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌కై పోతరాజు ప్రభాకర్ వినతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

బీజేపీ పార్టీ నుంచి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించా లని కోరుతూ హసన్‌పర్తి మాజీ జడ్పీటీసీ భర్త పోతరాజు ప్రభాకర్ పార్టీ శ్రేణులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో తనకు వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బీజేపీ సీనియర్ నాయకులు దాసరి రాజు, మాజీ వార్డు మెంబర్ తాళ్ల రమేష్, డివిజన్ ప్రదాన కార్యదర్శి మట్టెడ సుమన్, యువమోర్చ డివిజన్ అధ్యక్షుడు కుంబార్‌కార్ సాయికిరణ్ తదితరులున్నారు.

ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



తెలంగాణ మండలిక భాష దినోత్సవం,కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో , సిద్ధార్థ గురుకుల హై స్కూల్ చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి,జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ భా ష గొప్పతనం తెలుపుతూ విద్యా ర్థులకు ఉపన్యాసం, వ్యాచరసన, పాటల పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తేజస్విని, షాహన, రాజ్య లక్ష్మి, పల్లవి, సుమలత, కమలమ్మ, దేవిక, విపంచా, ఉమా, కవిత, మౌనిక పాల్గొన్నారు.

కాళోజికి ఘన నివాళి



గీసుగొండ : తెలంగాణ బాషకు,యాసకు నిలువెత్తు రూపమైన ప్రజాకవి, కాళోజి జయంతిని మండలంలోని ధర్మారం వద్ద గల ఎస్.ఎస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాళోజి చిత్ర పటానికి కేయూ దూరవిద్య కేంద్రం కో-ఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ పూలమాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ అన్య భాషలు నేర్చి "ఆంధ్రబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా "అన్న కాళోజి మాటలను గుర్తు చేస్తూ కాళోజికి తెలుగు బాషపై ఉన్న ఇష్టాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణయ్, పద్మ,విద్యార్థులు యాదగిరి, అరుణ, వీరేందర్, రోజారాణి,అనిత,నిషిత్, షబానా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



వర్గీకరణకు అమలు చేయకపోతే బీజేపీ మాదిగల శత్రువే

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ

నవతెలంగాణ-హన్మకొండ

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు బీజేపీ పార్టీ ఇచ్చిన హామీని నీలపట్టుకోవలి. లేనిపక్షంలో మాదిగల ప్రధాన శత్రువుగా బీజేపీ నిలుస్తుందనీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంద చిన్న రాజు మాదిగ హెచ్చరించారు. శనివారం మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏకశిలాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ , ఎమ్ ఎస్ పి హను మకొండ జిల్లా, వరంగల్ జి ల్లా ఇంఛార్జిలు మంద రాజుమాదిగ, అంబాల చంద్రమౌళి మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలకు ముఖ్య అతిథులుగా జాన్ను దినేష్ మాదిగ, మంద చిన్న రాజు మాదిగలు హాజరై దీక్షలను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఎస్సీలలో ఎబిసిడి వర్గీకరణ లేని కారణంగా మాదిగలకు ఉప కులాలకు రిజర్వేషన్లలో దక్కవలసిన న్యాయమైన వాట రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీల వర్గీకరణ ద్వారానే మాదిగలకు ఉప కులాలకు భవిష్యత్తు ఉంటదని వారు తెలిపారు. కేంద్రంలో అధికారంలో వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు బీజేపీ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల చిరకాల స్వప్నం అయిన ఎస్సీల వర్గీకరణను బీజేపీ పార్టీ విస్మరిస్తే తీవ్ర పరిణామాలు బీజేపీ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించక పోతే బీజేపీ పార్టీనీ మాదిగలు ప్రధాన శత్రువుగా చూస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ గంగారాపు శ్రీనివాస్‌మాదిగ, కో కన్వీనర్ రాజరాపు భిక్షపతి మాదిగ, చేతల్ల శివమాదిగ, తడుగుల విజయ్ మాదిగ బొడ్డు శాంతి సాగర్ మాదిగ, అంకిల్ల రాజు మాదిగ , జన్ను మధుకర్ మాదిగ, ఉపాధ్యక్షులు బాణాల రమేష్ మాదిగ, ఈసంపెల్లి రాజు మాదిగ, ఇనుముల పూర్ణయ్య మాదిగ, కార్యదర్శి కొలకనురి నిరంజన్ మాదిగ , మురళి మాదిగ, చిలివెరు సంపత్ మాదిగ , శనిగరపు రవీందర్ మాదిగ, బోయిని నారాయణ జాంభవ్ , బిర్రు గోపాల్ మాదిగ, నద్దునూరి ప్రసాద్ మాదిగ , ఐత రాజుమాదిగ, చిలుక రాజుమాదిగ, గంగరపూ మల్లన్న మాదిగ, గుండెటి వీరేశ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం : ఎండీ.రహీం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రెండు తెలుగురాష్ట్రాలను అభివద్ధి పదములో నడిపించిన మహానాయకుడు, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ హనుమకొండలో నయీమ్నగర్ నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి యం.డి. రహీమ్ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీని దహనం చేసి టిడిపి నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రహీమ్ మాట్లాడుతూ దాదాపు 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు మచ్చలేని మనిషి చంద్రబాబునాయుడు అరెస్టు చేసి ఆయనకు అవినీతి మచ్చ వేయడం పిచ్చి చేష్టలు అని, జగన్ ప్రభుత్వానికి పోయె కాలం వచ్చింది అని, సంబంధంలేని విషయంలో అక్రమ కేసులు నమోదు చేశారు.ఎఫ్ఐఆర్ కాపీలో పేరు లేని చంద్రబాబుని అరెస్ట్ చేశారు.ఇదొక ఉద్దేశపూర్వకంగా చేసిన అరెస్టుగా ఒక ఉన్మాది చర్యగా మేము భావిస్తున్నాం అని, వాస్తవాలన్నీ కూడా ప్రజలు గ్రహిస్తున్నారు ప్రతిదీ నిశితంగా పరిశీలిస్తున్నారని,స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమం జరిగింది అని తల, తోక లేని కేసులు పెట్టి జగన్మోహన్ రెడ్డి పైచాశిక ఆనందం పొందుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అక్రమఅరెస్టు పై ప్రజాగ్రహాన్ని, నిరసనను ఎదుర్కొనడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉండాలి. ఈ రోజు హౌస్ అరెస్ట్ లతో నాయకుల్ని, కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేయాలని చూస్తున్న జగన్మోహన్ రెడ్డి అతని పైన ఉన్న కేసులకు ఎదో రోజు పర్మినెంట్ గా జైలు కు పోతారని, కోర్టు ల ద్వారా న్యాయం కోసం పోరాటం చేస్తాం అని, నిజ నిర్ధారణతో, నీతి నిజాయితీతో చంద్రబాబు బయటకు వస్తారు అని, ఈ అరెస్టును ప్రజాస్వామికవాదులు, మేధావులు అందరూ ఖండించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టిడిపి నేతలు బర్ల యాకుబ్, కాగితాల జయశంకర్,హారిధాస్యం సురేష్, మాడ గాని మనోహర్, బైరి శేషాద్రి, గొల్లపల్లి ఈశ్వరా చారి, దుబ్బాల కష్ణ, తోట రమేష్, బింగి మల్లేశం, మహేందర్, రవీందర్ గుప్త, లోకేష్ తదితరులున్నారు.

కాజీపేట : నంద్యాల పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడానికి తెలుగుదేశం పార్టీ కాజీపేట పట్టణ సీనియర్ నాయకులు చిలువేరు మహేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను ప్రజలు అసహ్యించుకుంటున్నారనీ, మాజీ ముఖ్యమంత్రిని కనీసం నోటీసు ఇవ్వకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా అర్ధరాత్రి అరెస్టు చేయడం నీతిమాలిన చర్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బాబాయి మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డిని చంపిన వైఎస్ అవినాష్ రెడ్డిని ఎఫ్ఐఆర్లో పేరు ఉన్న ఇప్పటివరకు అరెస్టు చేయలేదనీ, పోలీస్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాజ్ పలుకుతూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులను హౌస్ అరెస్టు చేస్తూ ఎక్కడికక్కడ కార్యకర్తలను దిగ్బంధం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓర్వలేక, అరెస్టుల పేరుతో నీచమైన చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రజల్లో నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లకు వస్తున్న ప్రజాదరణ చూసి తెలుగుదేశం పార్టీ నాయకులను అనుక్షణం అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూన్నారు.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందనీ, మంత్రులు ఎమ్మెల్యేలు ఎన్నో అవినీతి అక్రమాలు చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా పోలీసులు అకారణంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం తెలుగుదేశం పార్టీ మరోసారి తీవ్రంగా ఖండించడం జరుగుతుందని తెలిపారు.

ఏళ్లు గడుస్తున్నా కొలిక్కిరాని కాళోజీ కళాక్షేత్రం పనులు



చోద్యం చూస్తున్న పాలకులు

ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్న అధికార పార్టీ నాయకులు

స్థానిక ఎమ్మెల్యే వైఖరిపై మండపడిన తోట పవన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాళోజి కళాక్షేత్రాన్ని గత తొమ్మిదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వంగా నిర్లక్ష్యం చేస్తున్నది అని యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ మండిప డ్డారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ మాడ్లాడుతూ తెలంగాణకే తలమానికం అంటూ గొప్పలు చెప్పుకున్న కట్టడం కాళోజీ కళాక్షేత్రం. 9 ఏళ్ల నుండి ఈ కళాక్షేత్రాన్ని నిర్మిస్తూనే ఉన్నారు. అయినా ఇంకా పనులు పూర్తికాలేదు. మంత్రి కేటీఆర్ పర్యటన వరంగల్లో ఉండడంతో, స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తూతూ మంత్రంగా రూ.10 లక్షలు వెచ్చించి మమ అనిపించా రు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్ ఎక్కడ ప్రభుత్వం పై అబాండం వస్తుందో అని భావించి, కళాక్షేత్రాన్ని సందర్శించకుండానే కార్యక్రమాన్ని వాయిదా వేశారు. ప్రోటోకాల్ ప్రకారం కళాక్షేతం ప్రారంభోత్సవం మంత్రిగారు ఈరోజు చేయాలి. అయితే ఎక్కడి పనులు అక్కడే ఉండడంతో ప్రారంభోత్సవం చేయలేకపోయారు. ఈ కాళోజీ కళాక్షేత్రం పనులు అసంపూర్తిగా ఉన్నాయంటూ పనులలో అవినీతి అక్రమాలు పెద్ద స్థాయిలో జరిగాయంటూ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోట పవన్ ఆరోపించారు. కాలోజీ కలక్షేతం పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకుల వైఖరిని తోట పవన్ తీవ్రంగా ఖండించారు. వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ కట్టడం పూర్తీ అయ్యే భాగ్యం ఉన్నదేమో అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కామ సంజయ్ పటేల్, సెహ్వాగ్, చందు, మురళి, భాను, గణేష్, రాకేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కార్ ధ్యేయం

నవతెలంగాణ-చెన్నారావుపేట



సబండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకా లను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సిగ్గుచేటని టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్ణారెడ్డి విమర్శించారు. శనివారం మండల పరిధిలోని కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది కురిసిన వడగండ్ల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఒప్పించి నియోజకవర్గ రైతాంగానికి నష్టపరిహారం ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అని అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో రాళ్ళ వాన కురిసినప్పుడు రైతులను ఆదుకొని కాంగ్రెస్ నాయకులు తెలంగ్ణాణ సర్కార్ రైతులను ఆదుకోలేదని చెప్పుకోవడం దయ్యాలు వేదాల్ను వల్లించినట్లు ఉంటుందని మండిపడ్డారు. వడగండ్ల వాన పడగానే రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని దుగ్గొండి కి తీసుకొచ్చి ఎకరానికి రూ.10వేలు రూపాయల పరిహారం ప్రకటన ఇప్పించారని,వ్యవసాయ అధికారులకు సైతం ఏ పార్టీవారైన రైతు రైతేనని నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశాలిచ్చారని కానీ ప్రతిపక్ష నాయకులు మాత్రం వ్యవసాయ అధికారులతో మా పార్టీ నాయకులు పేర్లు నమోదు చేయించారని పసలేని ఆరోపణలు అని అన్నారు.మీ పార్టీ నాయకులకు,కుటుంబ సభ్యులకు సైతం పరిహారం మంజూరు అయినాయని గుర్తుంచుకోవాలని,పూర్తిగా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రమే పేర్లు నమోదు చేశారని ఇంకా ఎవరైనా అర్హులైన రైతులు ఉంటే వారికి మరోవిధంగా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని అన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకుల మాదిరిగా వారి హయాంలో ప్రజల సొమ్మును దోచుకుతి నలేదని, పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం కషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సర్పంచ్ కుండె మల్లయ్య, అమీనాబాద్ పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి,మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, ఎంపిటిసి దారావతు శ్రీను, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.ఏ.గఫ్ఫార్, నాయకులు శ్రీధర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, సాంబయ్య, ఉపేందర్, లాలూ నాయక్, సతీష్, రమేష్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-శాయంపేట

గర్భిణీలు, తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుండడమే కాక ఆరోగ్యంగా ఉంటారని ఏఎన్ఎం రోసిలిన్ అన్నారు. మండలంలోని జోగంపల్లి, నూర్జహాన్‌పల్లి గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో శనివారం జాతీయ పోషణ మా సం పురస్కరించుకొని పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, పిల్లల పెరుగుదలపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలఅంగన్వాడి టీచర్లు శారదాదేవి, కవిత, ఏఎన్ఎంలు శోభ, సాంబలక్ష్మి, వివో లీడర్ భారతి, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

కార్యకర్తకు కార్పొరేటర్ పరామర్శ



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 46 డివిజన్ మడికొండకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్త గాదపాక కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి గాయాలపలు కాగా శనివారం కిరణ్ ను స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ పరామర్శించరు. సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్, రాష్ట్ర హౌస్ ఫెడ్ డైరెక్టర్ తక్కలపల్లి రాంగోపాల్ రావు, పట్టణ శాఖ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్, నాయకులు కొలిపాక కుమార్ బాబు, బరిగల కష్ణమూర్తి, పల్లపు కుమార్ రాజ్, తూర్పాటి అబ్బా సాయిలు,రాజు ,రాసమల్ల వెంకటస్వామి, వస్కుల దేవేందర్, రాసమల్ల రాజు, వీరెష్, రాజేందర్, వీరస్వామి, ప్రభాకర్, రాజకుమార్, ఆరూరి తిరుపతి, నర్సింగ్, రమేష్, స్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ జాక్‌బంద్ పిలుపుకు మద్దతు

నవతెలంగాణ-శాయంపేట

కేయూ జాక్ తలపెట్టిన ఈ నెల 12న ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యాసంస్థల బందుకు ఏబీఎస్ఎఫ్ పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఏబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పిహెచ్డి కేటగిరీ ఇంటర్వ్యూలో అవకతవకలు జరిగాయని ప్రశ్నించిన విద్యార్థి నాయకుల పైన పోలీసులతో దాడి చేయడం అమానుష చర్యగా అభివర్ణించారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థుల పైన పోలీసులతో దాడి చేయించిన వీసీ పై గవర్నర్ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మకంటి విజయ్, విజ్ఞాన్, విష్ణు, ప్రశాంత్ పాల్గొన్నారు.

కేజీకేఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, సహయ కార్యదర్శి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌లు తెలిపారు. శనివారం మడికొండ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో మడికొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీలో మండల గౌరవ అధ్యక్షుడిగా కుర్ర రవి గౌడ్, గౌరవ సలహాదారుడిగా మడికొండ గౌడ సొసైటి అధ్యక్షుడు బుర్ర రాజ్ కుమార్‌గౌడ్, మండల అధ్యక్షుడిగా మోడెం రాజేందర్ గౌడ్, కార్యదర్శిగా రాంపూర్ సొసైటీ అధ్యక్షుడు వీరాంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులుగా బండి రంజిత్ కుమార్‌గౌడ్, బండి సురేష్ గౌడ్, గంగాపురం వేణు గౌడ్, సహాయక కార్యదర్శులుగా సట్ల నర్సింగ్ గౌడ్, నర్మెట సుధాకర్, బండి చరణ్ గౌడ్, సభ్యులుగా బండి రాజు, నాగపూరి బ్రహ్మ, బండి రాజేష్, మడ్డి రాజారాం, సోషల్ మీడియా ఇన్చార్జిలుగా గడ్డం రవీందర్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్, మాచర్ల క్రాంతి కుమార్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మాచర్ల సదానందం, మడికొండ, రాంపూర్, తరాలపల్లి, సోమిడి గౌడసంఘం డైరెక్టర్లు, సభ్యులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీ జెండా ఎగురుతుంది

నవతెలంగాణ-ఆత్మకూర్



తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు చిదరించు కుంటున్నారని బిజెపి పార్టీని ఆదరిస్తారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీప్రసాద్ అన్నారు. శనివారం హన్మకొండలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మలకపేట రవి డాక్టర్ కాళీ ప్రసాద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.పార్టీ కండువ కప్పి స్వాగతించారు.అనంతరం డా. కాళీ ప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాల కాలం పాటు మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టిందన్నారు. డబుల్ బెడ్రూమ్,దళిత బంధు, బీసీబందు పథకాలు ఇస్తామని మోసం చేశారు తప్ప ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులపై కపట ప్రేమ ప్రదర్శిస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్టీలకు అతీతంగా దళితులందరికీ దళిత బంధు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు పథకాలు అందిస్తామని మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి బీసీలే గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


చికిత్స పొందుతూ యువకుడు దుర్మరణం

నవతెలంగాణ-శాయంపేట

గడ్డిమందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... శాయంపేటకు చెందిన బగ్గీ నరేందర్ (20) మద్యానికి బానిసై ఏ పని చేయకుండా ఇంట్లో ఉంటూ డబ్బులు ఇమ్మని తల్లిదండ్రులను ఇబ్బందిపెట్టేవాడు. తండ్రి రాజయ్య మందలించిన ప్పటి కీ కుమారుడిలో ఎలాంటి మార్పురాలేదు. ఈనెల 6న రాజయ్య పోచమ్మ బోనాలు చేయడానికి ఏర్పాట్లు చేయగా కుమారుడు నరేందర్ వెళ్లి రూ.2వేలు ఇమ్మని అడగడంతో బోనాల సమర్పించాక ఇస్తానని చెప్పి తల్లిదండ్రులు పోచమ్మ ఆలయానికి వెళ్లిపోయారు. మొక్కులు సమర్పించుకొని ఇంటికి రాగా ఇంటిముందట నోటి నుండి నురగలు కక్కుతూ నరేందర్ కనిపించడంతో ఏమైందని తల్లిదండ్రులు అడగగా, ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగానని చెప్పాడు. తల్లిదండ్రుల కేకలతో పోరుగున ఉన్న కూరాకుల రవి, కుమారస్వామి, గిరిబోయిన శ్రీను సహాయంతో నరేందర్ ను పరకాలకు తీసుకెళ్లగా, వైద్యులు అందుబాటు లేకపోవడంతో హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి నరేందర్ మరణించినట్లు తెలిపారు. నరేందర్ తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. నరేందర్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ
అనుదినం-జనస్వరం నినాదంతో
పత్రికారంగంలో నూతన ఒరవడితో ముందుకు సాగుతున్న
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాజమాన్యానికి, పాఠకులకు, ప్రకటనకర్తలకు, పాత్రికేయులకు, మిత్రులకు, సిబ్బందికి
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గ్రామ పంచాయితీ - ముల్కనూర్
మం॥ భీమదేవరపల్లి, జి॥ హన్మకొండ


నవతెలంగాణ
దినపత్రిక యాజమాన్యానికి,
పాత్రికేయులకు, సిబ్బందికి
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కాట్రేవుల రాజు యాదవ్
BJP మండల పార్టీ అధ్యక్షుడు-వేలేరు
భారతీయ జనతా పార్టీ - వేలేరు మండలం


Forget the Followers...
Be with the Leader!
Shaping Lives ...
Tejaswi
Educational Institutions
Hanamkonda, Warangal
నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి,
పాత్రికేయులకు, సిబ్బందికి
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
TEJASWI HIGH SCHOOL
Naim Nagar, Hanamkonda.
Contact: 0870-2574110, 98490 37725
TEJASWI HIGH SCHOOL
Pochammakunta, Hanamkonda.
Contact: 0870-6561781, 7207206792
TEJASWI HIGH SCHOOL
Opp. NIT, Prashanth Nagar, Hanamkonda.
Contact: 0870-2430058, 92469 86706
TEJASWI HIGH SCHOOL (CBSE) (RESIDENTIAL)
Near KITS, Erragattu, Hanamkonda.
Contact: 94408 60224, 92469 86225
TEJASWI HIGH SCHOOL (CBSE)
NearCSR Gardens, Hunter Road, Warangal.
Contact: 0870-2970023, 94411 42727
Dedicated Management
Faculty: Best in the Field
Limited Class Strength and Easy Accessibility
IIT & Medical Foundation
Child-centric & Stress-free Education
Higher Pedestal to Discipline
Transportation across tri-cities
State-of-the-Art Infrastructure and Facilities
Sunday Office Timings: 9.00 am to 1.00 pm
ADMISSIONS OPEN


ప్రతి ఉదయాన్నే ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ
అనుదినం-జనస్వరం నినాదంతో
పత్రికారంగంలో నూతన ఒరవడితో ముందుకు సాగుతున్న
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాజమాన్యానికి, పాఠకులకు, ప్రకటనకర్తలకు, పాత్రికేయులకు, మిత్రులకు సిబ్బందికి
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి... సంపత్
హనుమకొండ జిల్లా


నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
S.C - హాస్టల్, భీమదేవరపల్లి
జి॥ హన్మకొండ


నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం...జనస్వరంతో
పత్రికారంగంలో నూతన ఒరవడితో
ముందుకు సాగుతున్న
నవతెలంగాణ దినపత్రిక
యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు,
సిబ్బందికి మిత్రులకు, శ్రేయోభిలాషులకు
8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సబ్ రిజిస్ట్రార్-ముల్కనూర్
మం॥ముల్కనూర్, జి॥ హన్మకొండ


నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం...జనస్వరంతో
పత్రికారంగంలో నూతన ఒరవడితో
ముందుకు సాగుతున్న
నవతెలంగాణ దినపత్రిక
యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ అభిమాని
మం॥ వేలేరు, జి॥ హన్మకొండ